

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 4 నవంబర్ 2025 | 16 పేజీలు




వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

2లో

## నీట మునిగిన కాలనీల ప్రజలకు తక్షణ సాయం




## తమ హక్కుల కోసం ఆదివాసీల

# గర్జన..

ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి చేసిన ఆదివాసీలు..

- అడవి బిడ్డల ప్రయోజనాలను పాలకులు తాకట్టు
- పాలకుల పై ధ్వజమెత్తిన ఆదివాసీ సంఘాల నాయకులు..
- లంబాడీల ఎస్టీ హోదా రద్దు చేయాలనీ డిమాండ్..
- చట్ట బద్ధత లేని లంబాడీల కొనసాగింపు పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై మండిపాటు..
- లంబాడాల ఎస్టీ హోదాను తొలిగించక పోతే అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించిన జాక్ చైర్మన్.. పూనెం శ్రీనివాస్..

2లో

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.
చట్ట బద్ధత లేని లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని అడవి బిడ్డలు పోరుబాట పట్టినారు. సోమవారం ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 15 వేల మంది ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి చేసారు. ముందుగా కొమరం భీమ్ జంక్షన్ లోని ఆదివాసీల ప్రకృతి దేవతలకు పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టినారు. జాక్ చైర్మన్ పూనెం శ్రీనివాస్, వైస్ చైర్మన్ వట్టం ఉపేందర్, అధికార ప్రతినిధి ఊకె రవి, కో కన్వీనర్ లు పూనెం రాంచందర్, కొర్స నర్సింహా మూర్తి, రమణాల లక్ష్మయ్య, పూనెం వీర భద్రం, వాసం నాగరాజు, రామకృష్ణ, మడి సాయిబాబా, ముద్దబోయిన రవి కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం కొమరం భీమ్ జంక్షన్ నుండి ఐటీడీఏ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ఏటూరునాగారం ఐటీడీఏ ముందు బైటాయించారు.

### పంట నష్టపోయిన రైతులు

## అధైర్యపడొద్దు

- క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలి
- పక్కాగా పంటనష్టం నమోదు
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



16లో

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మొంథా తుఫాన్‌వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకి దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈసందర్భంగా జిల్లాలోని కొడకండ్ల మండలం నర్సింగపురం, ఏడు నూతల, పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో దెబ్బతిన్న వరి, పత్తి, టమాట పంటలను కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా పరిశీలించారు.



## శివనామ స్మరణతో మార్మోగిన..

# ఆలయాలు

2లో

### భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

### కార్తీక సోమవారం స్వామి వారికి అభిషేకాలు

మహాదేవపూర్, ప్రభాతవార్త : శివునికి ప్రీతిపాత్రమైన పవిత్ర కార్తీక మాస మహోత్సవాలలో భాగంగా కార్తీక సోమవారం శివాలయాల్లో అభిషేకాలు జరిపారు. శివాలయాలల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. కార్తీక సోమవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు.

## పూలే దంపతులపై చిన్నచూపు

- కావాలనే విగ్రహ స్థలం కబ్జాకు ప్లాన్
- రాత్రికిరాత్రే వెలిసిన డబ్బా
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పలు సంఘాలు

2లో



# తమ హక్కుల కోసం ఆదివాసీల గర్జన..

### ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి చేసిన ఆదివాసీలు..
### అడవి బిడ్డల ప్రయోజనాలను పాలకులు తాకట్టు
### పాలకుల పై ధ్వజంమెత్తిన ఆదివాసీ సంఘాల నాయకులు..
### లంబాడిల ఎస్టీ హోదా రద్దు చేయాలనీ డిమాండ్..
### చట్ట బద్ధత లేని లంబాడీల కొనసాగింపు పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై మండిపాటు..
### లంబాడాల ఎస్టీ హోదాను తొలిగించక పోతే అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించిన జాక్ చైర్మన్.. పూనెం శ్రీనివాస్..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త. చట్ట బద్ధత లేని లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలింగించాలని అడవి బిడ్డలు పోరుబాట పట్టినారు. సోమవారం ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 15 వేల మంది ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి చేసారు. ముందుగా కొమరం భీమ్ జంక్షన్ లోని ఆదివాసీల ప్రకృతి దేవతలకు పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టినారు. జాక్ చైర్మన్ పూనెం శ్రీనివాస్, వైస్ చైర్మన్ వట్టం ఉపేందర్, అధికార ప్రతినిధి ఊకె రవి, కో కన్వీనర్ లు పూనెం రాంచందర్, కొర్స నర్సింహా మూర్తి, రమణాల లక్ష్మయ్య, పూనెం వీర భద్రం, వాసం నాగరాజు, రామకృష్ణ, మడి సాయిబాబా, ముద్దబోయిన రవి కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం కొమరం భీమ్ జంక్షన్ నుండి ఐటీడీఏ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ఏటూరునాగారం ఐటీడీఏ ముందు బైటాయించారు. సుమారు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న బీసీ కులాలు అయిన బంజారాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. ఏదైనా ఒక కులాన్ని లేదా తెగను ఎస్టీ జాబితాలోకి తీసుకు రావాలి అంటే రాజ్యాంగ బద్ధమైన కమిషన్ వేయాలని అన్నారు. కానీ లంబాడిలను ఎస్టీ జాబితాలో కల్పడానికి ఎటువంటి కమిషన్స్ వేయలేదని అన్నారు. బీసీ కులాల జాబితాలో ఉన్న లంబాడిలు, సుగాలిలను ఆదిమ తెగల్లో రాజ్యాంగ విరుద్ధంగా కొనసాగించడం పైన ఆదివాసీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. 1793 జి ఓ ద్వారా తెచ్చిన 149 జి ఓ ద్వారా కేవలం విద్యా కోసమే నాటి రాష్ట్ర ప్రభుత్వం లంబాడిలకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. 196566 వరకు బీసీ కులాల్లో ఉన్నట్టు 1980 జి ఓ తెల్పుతోందని పూనెం శ్రీనివాస్ అన్నారు. రాజ్యాంగ బద్దంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాలు బీసీ కులాలు అయిన లంబాడిలను 49 ఏళ్లుగా ఎస్టీ జాబితాలో ఎందుకు కొనసాగిస్తున్నాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాలకుల అధికార వ్యామోహానికి అడివి బిడ్డలకు అన్యాయం జరుగుతోందని తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో వివిధ కులాల్లో కొనసాగుతున్న లంబాడిలు, సుగాలిలు, బంజారాలు తెలంగాణాలో ఎస్టీలు ఎలా అవుతారని ప్రశ్నించారు. పక్కనే ఉన్న ఛతిష్ఘడ్ రాష్ట్రం నుండి తెలంగాణకు వచ్చిన ఆదివాసీలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వాన్ని నిలదీసారు. న్యాయస్థానం గెలిసేది ఆదివాసులే అని విశ్వాసం వ్యక్తం చేసారు. పాలకులు ప్రభుత్వాలు ఆదిమ తెగల పక్షాన నిలబడక పోయిన ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చిత్రా మిశ్రా నిరసన కారుల దగ్గరకు వచ్చి ఆదివాసుల గోడు విన్నది. ఎస్టీ జాబితా నుండి లంబాడిలను తొలించాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పిఓ కు ఇచ్చారు. అసిస్టెంట్ ఏజెంట్ టు ఏజెన్సీ అయిన ప్రాజెక్ట్ అధికారికి సర్వ అధికారాలు ఉన్నాయని అన్నారు. ఆదివాసీ బిడ్డల గోడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చేరవేయాలని జాక్ నాయకులు పిఓను కోరినారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తమ డిమాండ్లను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆదివాసిలు ధర్నా ముగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలలో ఏఎస్పీ శివ ఉపాధ్యాయ, టాస్క్ ఫోర్స్ ఎసిపి దేవేందర్ రెడ్డి అడుగడుగునా జాగ్రత్తలు తీసుకున్నారు. సీఐ ఎ.శ్రీనివాసరావు, సీఐ ముత్యం రమేష్, ఎస్సైలు శ్రీకాంత్ రెడ్డి, టివి ఆర్ సూరి, రాజ్ కుమార్, కృష్ణ ప్రసాద్, తిరుపతిరావు, సురేష్ ఇతర పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో ఆదివాసీల చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు పట్టం ఉపేందర్ , ఊకే రవి, పాయం సత్యనారాయణ, వాసం రామకృష్ణ, కొర్స నరసింహమూర్తి, వాసం నాగరాజు, కామరాజు, రామచంద్రు, సురేష్, సాయిబాబా, సమ్మయ్య, కన్నరాజు, మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్, కొర్స వెంకటేశ్వర్లు, పాయం సత్యనారాయణ, సోయం కన్నం రాజు, సోయం కామరాజు, కల్తీ కుమార స్వామి, గుండు శరత్, చింత సమ్మయ్య, సర్వేశ్వర్ రావు, పర్శిక సతీష్, ముర్రం వీరభద్రం, కొర్స నరేష్, డబ్బగట్ల సుమన్, పోదెం కృష్ణ ప్రసాద్, వివిధ సంఘాలనేతలతో పాటు 15వేల మంది ఆదివాసీలు ఈ మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రజలు నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలి..

### –జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే
### –జిల్లా ప్రజాదివాస్‌లో 16 దరఖాస్తులు..

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే నిర్వహించారు. ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 16 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్‌ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్



సేవలను వినియోగించుకోవాలి. చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అలాగే ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# శివనామ స్మరణతో మారుమోగిన ఆలయాలు

### భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు
### కార్తీక సోమవారం స్వామి వారికి అభిషేకాలు

**మహాదేవపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త** : శివునికి ప్రీతిపాత్రమైన పవిత్ర కార్తీక మాస మహోత్సవాలలో భాగంగా కార్తీక సోమవారం శివాలయాల్లో అభిషేకాలు జరిపారు. శివాలయాలల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. కార్తీక రెండవ సోమవారం కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. ఆశేష భక్తులు వేకువ జామున ఆలయాలకు చేరుకొని స్వామి వారికి అభిషేకాలు చేసి హారతి తీసుకున్నారు. భక్తులంతా భోళాశంకరుని నామాన్ని స్మరించారు. సాయంత్రం ఆకాశదీపాన్ని వెలిగించారు. స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. రాత్రి మహిళ భక్తులు దీపారాధనలు చేశారు. శివాలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, ప్రిన్సిపాల్ సెక్రెటరీ దేవాదాయ



ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు కార్తీక సోమవారం సందర్భంగా సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని ఆలయంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ఆలయ కార్య నిర్వహణాధికారి చేతుల మీదుగా వాయనాన్ని పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను ప్రసాదంగా అందజేయడం చేశరు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ గ్రామస్తులు భక్తులు మహిళలు సేవా సమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పూలే దంపతులపై చిన్నచూపు

### కావాలనే విగ్రహా స్థలం కబ్జాకు ప్లాన్
### రాత్రికిరాత్రే వెలిసిన డబ్బ
### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పలు సంఘాలు

**వరంగల్ సిటీ నవంబర్3** ప్రభాతవార్త జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలపై చిన్నచూపు సరైంది కాదని స్థానిక ప్రజలు, బిసి సంఘాల నాయకులు మండిపడుతున్నారు. ఉర్స్ దర్గా ప్రాంతంలో జ్యోతిరావు పూలే దంపతుల కాంస్య విగ్రహాల నిర్మాణం జరగాల్సిన స్థలాన్ని కావాలనే కబ్జాకు ప్లాన్ చేసారని స్థానికులు, ప్రజాసంఘాలు ఆవేదన చెందుతున్నారు. పూలే దంపతులకు సంబంధించిన కాంస్య విగ్రహాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన స్థలంలో కొంత మంది కావాలనే రాత్రికిరాత్రే డబ్బ ఏర్పాటు చేయటం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. గత నెలలో అర్ధరాత్రి ఓ దుండగుడు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. విగ్రహాన్ని ధ్వంసం చేసిన స్థలంలోనే పూలే దంపతుల కాంస్య విగ్రహాలను తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హామీ ఇచ్చి పనులను ప్రారంభించారు. పూలే విగ్రహాల నిర్మాణానికి కావాల్సిన సామాగ్రిని సిద్ధం చేశారు. తాజాగా ఆదివారం నాడు రాత్రికి రాత్రే ఆ స్థలంలో ఓ వర్గానికి చెందిన వ్యక్తి డబ్బా కొట్టు పెట్టడం తో బీసీ సంఘాలు, ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇలాంటి నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నాలను మానుకోవాలని తెలిపారు. వెంటనే ప్రభుత్వ అధికారులు, పోలీసులు ఈ ఘటనను సీరియస్ గా తీసుకొని విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజాసంఘాలు, బిసి సంఘాలు డిమాండ్ చేశారు.

# నీట మునిగిన కాలనీల ప్రజలకు తక్షణమే సహాయం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ సిటీ ప్రభాతవార్త** : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ మండలంలోని రామన్నపేట, ఖిలా వరంగల్ పరిధిలోని మల్లు స్వరాజ్యం కాలనీలు నీటమునిగిన నేపథ్యంలో కాలనీలలో చేస్తున్న సర్వేను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. కలెక్టర్ వరదల వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వారికి అవసరమైన సహాయం ప్రభుత్వం ద్వారా అందించేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. నీట మునిగిన గృహాలు, ఆస్తి నష్టం వివరాలను ఏన్యూమరేటర్లు నమోదు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. నష్టపరిహారం ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి అర్హ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, రెవెన్యూ అధికారులు, ఎన్యుమరేటర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## నలుగురు బైక్ దొంగల అరెస్ట్

### - కారు, రెండు బైక్‌లు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం

*జనగామ టౌన్, నవంబరు 3 ప్రభాతవార్త :*

రాత్రివేళల్లో బైక్ దొంగతనాలకు పాల్పడిన నలుగురు నిందితులను జనగామ పోలీసులు అరెస్ట్‌చేసినట్లు తెలిపారు. బైక్‌ల దొంగతలకు సంబంధించి ఫిర్యాది దారులు జనగామలోని గుండ్లగడ్డ ప్రాంతానికిచెందిన కావడి అనిల్‌కుమార్, అలాగే ధర్మకంచ ప్రాంతానికిచెందిన జాలిగం మహేష్ పోలీసులకు చేసిన ఫిర్యాది మేరకు జనగామ పోలీసులు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా, నిందితుల అరెస్ట్ విషయమై సోమవారం జనగామ పోలీస్‌స్టేషన్‌లో సీఐ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనగామ ఏసీపీ పండరి చేతన్ నితిన్ ఐపీఎస్ బైక్ దొంగతనాలకు పాల్పడిన నలుగురు నిందితులు సూర్యాపేట జిల్లా ఆరెగూడెంకు చెందిన చెవుల మనోజ్ (24), కేసారం గ్రామానికి చెందిన గొర్ల శివారెడ్డి (21), నెమ్మికల్ గ్రామానికి చెందిన వీరబోయిన భరత్ (22)తోపాటు మైనర్ బాలుడుల అరెస్ట్‌చూపి వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా నిందితులనుంచి టీఎస్ 09యుసీ 7329నంబరుగల టయోటా కంపెనీకి చెందిన రూ.5.50లక్షల విలువైన కారు, టీఎస్ 27జి 3806 నంబరుగల రూ.2లక్షల విలువైన రాయల్ ఇన్‌ఫీల్డ్‌బైక్, టీఎస్ 27ఎ 0367నంబరుగల రూ.1.30లక్షల విలువైన బజాజ్ పల్సర్ బైక్ తోపాటు నిందితులకు చెందిన రూ.70వేల విలువగల నాలుగు మొబైల్ ఫోన్లు మొత్తం రూ.9.50లక్షల విలువైన వాటిని నిందితులనుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ నిందితులు నలుగురు సూర్యాపేట జిల్లాకు చెందిన వారని, వీరు స్నేహితులుగా పరిచయమై మద్యానికి, గంజాయికి అలవాటుపడి జల్సాలకు అలవాటుపడి దొంగతనాలుగా చేసి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నారన్నారు. గతంలో నిందితులపై గంజాయి, హత్యాయత్నం కేసులు నమోదై సూర్యాపేట జైలుకు కూడా వెళ్లివచ్చారని తెలిపారు. ఇదే క్రమంలో గత అక్టోబరు నెల 27న రాత్రి సమయంలో తిరుమలగిరి వద్ద కలుసుకున్న సమయంలో నిందితుడు మనోజ్ శివారెడ్డి కారుకు సంబంధించిన ఈఎంఐ కట్టడం ఇబ్బంది అవుతుందని తెలుపగా, శివారెడ్డికూడా తన పల్సర్ బైక్‌ను కుదువ పెట్టడం వల్ల దాని వడ్డీ కట్టడంలో ఇబ్బందులను చర్చించుకుని ఎదైనా దొంగతనం చేసి డబ్బులు సంపాదించి ఈఎంఐ కట్టాలని నిర్ణయించుకున్నారన్నారు. ఇదే సమయంలో మిగతా నిందితులైన భరత్, మైనర్ బాలుడితో కూడి దొంగతనాలకు సిద్ధమయ్యారని, కాగా, సూర్యాపేట, తిరుమలగిరిలో దొంగతనం చేస్తే గుర్తుపడతారనే ఉద్దేశంతో అదేరోజు మనోజ్ తనకారులో సూర్యాపేట నుంచి బయలుదేరి జనగామకు వచ్చిన రాయల్ ఇన్‌ఫీల్డ్ బైక్ తోపాటు బజాజ్ పల్సర్ బైక్‌లను దొంగిలించి సూర్యాపేటలోని మనోజ్ తన పిన్ని ఇంటివద్ద పెట్టి అమ్మకానికి ప్రయత్నించి తక్కువ ధర రావడంతో అక్కడే పెట్టారన్నారు. కాగా, బైక్ దొంగతనాల విషయమై జనగామ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు కాగా, వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ ఉత్తర్వుల మేరకు డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచనల మేరకు ఏసీపీ పండరి చేతన్ నితిన్ ఐపీఎస్, జనగామ సీఐ పి.సత్యనారాయణరెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ ఎం.భరత్ తన సిబ్బందితో ఈనెల 2న ఆదివారం గస్తీ చేస్తుండగా సదరు నలుగురు నిందితులు జనగామకు దొంగతనం చేసేందుకు తిరుగుతుండగా అనుమానాస్పదంగా పట్టుకొని విచారించగా వారుచేసిన నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా నిందితులనుంచి నాలుగు మొబైల్ ఫోన్లతోపాటు వారి వెంట తెచ్చుకున్న కారు, రెండుబైక్‌లను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ పి.సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ భరత్, కానిస్టేబుళ్లు బి.కరుణాకర్, ఎన్.సాగర్, బి.కృష్ణ, టి.కుమారస్వామి లను ఏసీపీ పండరిచేతన్ నితిన్‌తోపాటు డీసీపీ రాజమహేంద్రనాయక్, సీపీ సన్‌ప్రీత్‌సింగ్ అభినందించినట్లు తెలిపారు.








## మామిడితోటలో వ్యక్తి దారుణ హత్య

### - పాతకక్షలే కారణంగా అనుమానం

### - భూమితగాదాలో ఎ1విట్‌నెస్‌గా ఉన్న మృతుడు

*చిల్పూర్, నవంబరు 3 ప్రభాతవార్త :*

పాతకక్షల నేపథ్యంలో భూమి తగాదాల విషయంలో ఎ1 విట్‌నెస్‌గా ఉన్న వ్యక్తి ముత్యాల సురేష్ (32)ని దారుణంగా హత్యచేసి మామిడితోటలో పడవేసిన సంఘటన చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామంలో నెలకొంది. సంఘటనకు సంబంధించి మృతుడి భార్య ముత్యాల కావేరి, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీపీ భీమ్‌శర్మ, సీఐ శ్రీనివాస్‌రెడ్డి



తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మృతుడు ముత్యాల సురేష్ గ్రామంలో తనకున్న రెండుఎకరాల భూమినిసాగుచేసుకుంటు ఫోటోస్టూడియో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, గతంలో వారసత్వంగా వచ్చిన భూమి తగాదా విషయంలో పాలివారిమధ్య ఇరువురికి గొడవలు జరిగాయని, ఆ విషయంలో ముత్యాల సురేష్ ప్రత్యక్ష సాక్షిగా ఉన్నందున కేసు విషయంలో సురేష్‌పైన కక్ష పెంచుకున్న వారు ఆదివారం తీవ్రంగా కొట్టి చీరతో రెండుచేతులు వెనకకు కట్టి మెడకు చీరతో ఉరితీసి వారికిచెందిన మామిడితోటలోనే చంపివేసినట్లు మృతుడి భార్య కావేరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ భీమ్‌శర్మ, సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కాగా, మృతుడు సురేష్‌కు భార్యతోపాటు మూడునెలల బాబు తల్లిదండ్రులు ఉన్నారు.

## బాధిత స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికసాయం

*తరిగొప్పుల, నవంబరు 3 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన అంకం నాగమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా మృతురాలి కుమార్తె స్వాతితో కలిసి చదువుకున్న పదవ తరగతి 2003-04 సంవత్సరం స్నేహితురాలు సోమవారం నాగమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి



21వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యురాలు స్వాతి మాట్లాడుతూ నా మిత్రులు అందించిన సహాయం నాకు ఎప్పటికీ మరువలేనిదని, ఆపదలో నాకు అండగా ఉండి ధైర్యాన్నిచ్చారని, నాకు సహకారాలు అందించిన మిత్రులందరికీ రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పింగిలి వేణుగోపాల్ రెడ్డి, బృంగి కార్తీక్, చిలువేరు మహేందర్, నేతల సంపత్, గాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై బీజేపీ మండలస్థాయి సమావేశం

*తరిగొప్పుల, నవంబరు 3 ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రజా సమస్య లపై సోమవారం సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ పార్టీ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ మండలంలో అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా మంజూరు చేయాలని, మొంతా తుఫాన్ ప్రభావం వలన నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలన్నారు. కార్యకర్తలందరు సమన్వయంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా ఏంటో చూపాలన్నారు. అదేవిధంగా ఈ నెల 6, 7 తేదీలలో కలెక్టర్ ఆఫీస్ ముందు ప్రజా, రైతు సమస్యలపై భారతీయ జనతా పార్టీ నిరాహార దీక్ష తలపెట్టిన సందర్భంగా మండలంనుండి అధిక సంఖ్యలో రైతులు యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బండ ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామబ్రహ్మాచారి, కొన్నెరాజు, మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, యువ మోర్చా అధ్యక్షుడు చిలువేరి వెంకటేష్ , కలకుంట్ల రాజేందర్, సాగర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

*చెన్నారావుపేట,నవంబర్ 3,ప్రభాతవార్త*

పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రామనకుంట తండా గ్రామ శివారు రేసుల బోడు తండాలో నెలకొంది.పోలీసుల కథనం మేరకు వివరాలు ఉన్నాయి తండాకు చెందిన బాదావత్ బిక్య (85) అనే వ్యక్తి వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు.వెంటనే కుటుంబ సభ్యులు గమనించి నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రాత్రి మృతి చెందాడన్నారు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## లంకల.దీపక్ రెడ్డి గెలిపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న అరూరి.రమేష్

*నవంబర్ 3 కాజీపేట మండల్(ప్రభాతవార్త)*


జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్, కళ్యాణ్ నగర్, నటరాజ్ నగర్, ఈసేవా రోడ్డు, మోతి నగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతాలలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి తో కలిసి పాల్గొని బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి లంకల.దీపక్ రెడ్డి గెలిపే లక్ష్యంగా ప్రతి ఓటర్ కి భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ భారతీయ జనతా పార్టీ గెలుపు కొరకు పాదయాత్ర చేస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్



## బాధితుడి కుటుంబానికి చేయూత

*హసన్ పర్తి, నవంబర్ 3, ప్రభాతవార్త.*

హసన్పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబం జూపాక కుమార్ స్వామి అనే వ్యక్తి ట్రాక్టర్ నడుపుతూ జీవం సాగిస్తున్నాడు తన భార్య కూలి పని చేసుకుంటూ జీవితాన్ని సాగిస్తున్నారు అనుకోకుండా జరిగిన షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో కొంత నగదు కొన్ని విలువైన వస్తువులు ఖాళీ బూడిదైపోవడం జరిగినది ఈ సమాచారాన్ని తెలుసుకున్న మాజీ ఉపసర్పంచ్ యుగంధర్ యాదవ్ బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి తనకు తోచినంత సహాయం కొన్ని వస్తువులు కొంత నగదు ఇవ్వడం జరిగినది ఇట్టి నష్టాన్ని అధికారులకు తెలియజేసి ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చాడు. యుగంధర్ వెంట కొంతమంది యువకులు పాల్గొనడం జరిగినది.






# నిరవధిక నిరాహార దీక్షను జయప్రదం చేయాలి

-కాటారం సమగ్ర అభివృద్ధి కోసమే దీక్ష

-ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు, యువకులు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి..

-డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆత్మూరి శ్రీకాంత్

కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త

ఈనెల 11, 12 తేదీలలో కాటారం సబ్ డివిజన్ సమగ్ర అభివృద్ధిని కాంక్షి స్తూ దానికి కావాల్సిన డిమాండ్స్ తో రెండు రోజులపాటు తినకుండా నిరాహార దీక్షను నిర్వహించడం జరుగుతుందని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆత్మూరి శ్రీకాంత్ పేర్కొన్నారు. కాటారం సబ్ డివిజన్ కేంద్రంలోని ఐదు మండలాలు ఏండ్లు మారినా ఏలే పాలకులు మారిన కాటారం సబ్ డివిజన్‌లోని గ్రామీణ ప్రాంతాల వరకు అభివృద్ధి వెనుకకు పోతుందే తప్పితే పురోగమనం చెందటం లేదని అన్నారు. ఏలే నాయకుల కుట్రలకు కొన్ని సంవత్సరాలుగా బలైపోయి కాటారం సబ్ డివిజన్‌లోని చిన్న సన్నకారు వ్యాపారులు, వస్త్ర వర్తక వ్యాపారులను మొదలుకొని రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థి యువజనులు, కార్మిక కర్షకులు అందరూ రోజురోజుకీ దారిద్ర దగ్గరవుతూ కొనుగోలు శక్తిని కోల్పోతున్నారని అన్నారు. మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు, మాజీ స్పీకర్ శ్రీపాదరావు, ప్రస్తుతం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వారికి ఏలేటోలు మారుతున్నారు తప్పితే, ఇప్పటివరకు కాటారం సబ్ డివిజన్‌లోని ఐదు మండలాలలో నామమాత్రం రోడ్ల అభివృద్ధి తప్పితే ఆర్థిక పురోగమనం లేదని అన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన కూడా నాయకుల ఇండ్లు మారినై తప్పితే పేదల గుడిసెలు మారలేదని, 60 ఏళ్ల వెనుకబాటుతనానికి వ్యతిరేకంగా ఈ నిరాహార దీక్ష నిర్వహిస్తున్నామని, ఈ దీక్ష ఏ నాయకున్ని తిట్టడానికో, ఏ పార్టీని విమర్శించడానికో కాదన్నారు. వెనుకబాటు తనానికి గురైన సబ్ డివిజన్ సమగ్ర అభివృద్ధి హక్కును కాంక్షి స్తూ మాత్రమేనని, ఏ రాజకీయ ప్రయోజనం కోసం కాదని, ప్రజల ఆర్థిక సామాజిక రాజకీయ పురోగతిని సాధించే విధంగా ఈ దీక్ష బీజం పడుతుందని అన్నారు. హక్కుల కోసం మాత్రమే ఈ దీక్ష నిర్వహిస్తున్నామని దీనికి ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి యువజన సంఘాలు, సామాజిక సంఘాలు, స్వచ్ఛంద యువజన సంఘాలు, విద్యార్థులు, యువకులు, ప్రజలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు ప్రతి ఒక్కరు కాటారం సబ్ డివిజన్ అభివృద్ధిని కాంక్షి ంచే సామాన్యుల నుంచి సైదాంతిక మేధావుల వరకు ప్రతి ఒక్కరు ఈ నిరాహార దీక్షకు మద్దతు తెలియజేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ దీక్ష విజయవంతానికి సహకారం అందిస్తారని ఆశిస్తున్నాన్నట్లు



తెలిపారు. ఈ దీక్ష యొక్క ప్రధాన డిమాండ్‌లు కాటారం సబ్ డివిజన్ కేంద్రానికి 500 కోట్ల నిధులు కేటాయించాలని, కాటారం కేంద్రంగా ఒక వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ పేరు మీద మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ కమ్యూనిటీ హాలు విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని, ప్రతి మండలానికి ఒక డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని, వ్యవసాయ కూలీలకు, యువజనులకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, నాసిరకం రోడ్డు వేసి టోల్ వసూలు చేస్తున్న టోల్గేట్ యాజమాన్యం పైన చర్యలు తీసుకొని కమర్షియల్ బిల్డింగ్ పైన చర్యలు తీసుకోవాలని, నేషనల్ హైవేని మొదలుకొని గ్రామాల వరకు నాసిరకం రోడ్లు వేసిన కాంట్రాక్టర్ల పైన చర్యలు తీసుకొని వారి లైసెన్సులు రద్దుచేసి రోడ్లను పునర్నిర్మానం చేయాలని, ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని, సబ్ డివిజన్‌లోని ఐదు మండలాల్లో గ్రామీణ ప్రాంతాల వరకు గుడిసెలలో ఉంటున్న నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లని కేటాయించాలని, తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు. ఈ డిమాండ్స్ నెరవేర్చాలని నెరవేర్చే వరకు దఫలవారీగా నిరసన కార్యక్రమాలు చేస్తూ ఉంటామని తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధు

కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త



కాటారం మండలం కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో ఎండీ అన్వర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. అదేవిధంగా అడ్డూరి శ్రీకాంత్, తైనేని కిష్టయ్య, మేకల అశోక్, డొంగిరి గట్టయ్యలు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి మృతుల ఆత్మశాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలలో వారి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్, ఊర వెంకటేశ్వరరావు, కొండగోర్ల వెంకటస్వామి, కాటారపు రాజమౌళి, గాలి సదవలి, జక్కు శ్రావణ్, మానేం రాజబాబు, జాడి శ్రీశైలం, శ్రీలక్షి ్మ చౌదరి, ఉప్పు సంతోష్, ఆత్మూరి బాలరాజు, సకినాల ప్రశాంత్, రామిళ్ళ రాజబాపు, దుర్గారావు, తొంబర్ల రమణ, ముక్తి తిరుపతి, ఊరగొండ లింగయ్య, జమీర్, ముబిన్, కొండపర్తి రమేష్(రవి), కామిడి ప్రమోద్, పాగే రజాకర్, వంశీ, గాజుల విక్రమ్, గంట సమ్మయ్య, గంట శ్రావణ్, బోడ తిరుపతి, గోగు రాజబాబు, ఆటో శేఖర్ తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

-ప్రతాపగిరి గ్రామశాఖ అధ్యక్షునిగా చింతల ప్రసాద్

కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త

కాటారం మండలం ప్రతాపగిరి గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ సూచన మేరకు కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతాపగిరి యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖకమిటీని నియిమించినట్లు ప్రకటించారు. గ్రామశాఖ అధ్యక్షునిగా చింతల ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం పరుశురాం, ఉపాధ్యక్షులుగా పిట్టల రమేష్, కార్యదర్శిగా కండెల సాయికిరణ్, కోశాధికారిగా బి.రాజేందర్, అధికార ప్రతినిధిగా గుంటి రాకేష్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా గుంటి రంజిత్‌లను నియమిస్తున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహేష్ రవీందర్ రావు, మహేష్ తిరుపతిరావు, జక్కుల రాజయ్య, సింగిరెడ్డి మధూకర్, గుంటి చందు, కొండా రమేష్, కొండా వెంకటేశ్వర్లు, దయ్యం సమ్మయ్య, ముక్కెర తిరుపతి, జక్కుల రమేష్, మెండ స్వామి, కొండా బాపు, జక్కుల ఐలయ్య, గుంటి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిసీ రిజర్వేషన్ 42 శాతం అమలుపరచాలి

-మంథని నియోజవర్గ జేఏసీ కో-ఆర్డినేటర్ చిట్యాల శ్రీనివాస్

-బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో 42% బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలో తహసీల్దార్ నాగరాజుకి 5 డిమాండ్లతో కూడిన రిప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మంథని నియోజవర్గ బీసీ, ఎస్సి, ఎస్టీ జేఏసీ కో-ఆర్డినేటర్ చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ..బీసీ రిజర్వేషన్ 42% శాతం అమలుపరచాలని, కామారెడ్డి బిసి డిక్లరేషన్ విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లులు 9వ షెడ్యూల్లో చేర్చాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురించి విజ్ఞప్తి చేశారు. 42% రిజర్వేషన్ శాతం అమలు చేయాలన్నరు. బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ అందె భాస్కరచారి మాట్లాడుతూ..మేమెంతో మాకంత ఇవ్వాలని, బీసీల న్యాయమైన డిమాండ్‌ని పరిష్కరించాలన్నారు. ముదిరాజ్ జిల్లా సంఘం నాయకులు జోడు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42%, 9వ షెడ్యూల్‌లో పెట్టి చట్టం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ఓలపు రాజబాపు, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు వంగల జనార్ధన్, కొండపర్తి రమేష్, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు కోరాళ్ళ శ్యాం, పంగ మహేష్, లింగాల రమేష్, చిర్ర శ్రీకాంత్, ఖమ్మంపల్లి రమేష్, బొల్లి సురేష్, బీసీ సంఘం నాయకులు ఓలపు రాజబాపు, మానేం రాజబాపు, బరిగెల మల్లయ్య, రైతు సంఘం నాయకులు కుడుదుల రాజబాపు, అంబేద్కర్ సంఘం నాయకులు ఆత్మూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా లకావత్ రాజేందర్

మల్హార్‌రావు, నవంబర్ 3, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు సోమవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో మండలంలోని కొయ్యుర్ నూతన యూత్ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. కొయ్యూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా లకావత్ రాజేందర్, ఉపాద్యక్షులుగా బిస్కుల అశోక్, కోట నరేష్, ప్రదాన కార్యదర్శిగా వేల్పుల ప్రశాంత్, కార్యదర్శిగా తోట రాధాకృష్ణ,కోశాధికారిగా గొట్టం దేవేందర్, అధికార ప్రతినిధిగా చేద దేవేందర్, ప్రచార కమిటీ కన్వీనర్ గా కండెల కిష్టయ్య లు ఎన్నికయ్యారు. ఎన్నికైన కొయ్యురు యూత్ అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, మండల యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, బొమ్మ మల్లారెడ్డి, తెప్పేల రజిత, పెరుమండ్ల మల్లేష్, ఎడ్ల తుకారాం, రామచంద్రం, పీవీ నగర్ కిట్టు, ఎడ్ల శ్రీను, వేల్పుల వెంకటేష్, సిద్ధి శంకర్, వేల్పుల రాజేందర్, లాకవత్ తిరుపతి, శశి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకి స్థల పరిశీలన

మల్హార్‌రావు, నవంబర్ 3, ప్రభాతవార్త



మల్హార్‌రావు మండలంలోని వల్లెంకుంట గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం వల్లెంకుంట మాల సంఘం నాయకులు ఆదివారం భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వల్లెంకుంట గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలని కోరగా ఐత రాజిరెడ్డి సానుకులంగా స్పందించి విగ్రహ ఏర్పాటుకి కావాల్సిన స్థలాన్ని పరిశీలించారు. అంబేద్కర్ మాల సంఘం అద్యక్షుడు, ఉపాద్యక్షులు, గౌరవ అద్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ప్రచార కార్యదర్శులు, సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

**నెక్కొండ, నవంబర్ 3, ప్రభాతవార్త**

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకే జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నారని ,దీనిలో భాగంగా పాఠశాల విద్యార్థులకు సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని నెక్కొండ ఎంఈఓ బి రవికుమార్ అన్నారు. చెకుముకి సైన్స్ సంబురాలు 2025 గోడ పత్రికలను సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక బాధ్యులు, మండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్,పాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. సమాజంలో విజ్ఞాన శాస్త్ర ప్రచారం కోసం శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం అనే లక్ష యంతో కృషి చేస్తున్న సంస్థ జనవిజ్ఞాన వేదిక అని ఎంఈఓ కొనియాడారు. గత 36 సంవత్సరాలుగా విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, సైన్స్ లో ప్రావీణ్యతను పెంచడానికి ,శాస్త్రీయ ఆలోచనలు ,పరిశీలన శక్తిని, రేకెత్తించడానికి సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి ,శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, శాస్త్రవేత్తలుగా ఎదగడానికి తోడ్పడే విధంగా రూపొందించిన సైన్స్ సంబురాలకు తెలంగాణ ప్రభుత్వ సమగ్ర శిక్ష విభాగం కూడా చేయూతనిచ్చి



ప్రోత్సహిస్తుందని అన్నారు.మండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ 2002 నుండి నెక్కొండ మండలంలో 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు క్రమం తప్పకుండా సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహిస్తునామన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతగానో తోడ్పడుతుందని,ఈ నెల 7న పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందింప చేసుకోవడానికి చెకుముకి పత్రికను అందరూ తెప్పించుకొని చదవాలని కోరారు. మండల కన్వీనర్,జిల్లా కోశాధికారి పాక శ్రీనివాస్ మాట్లాడుతూ సైన్స్ పట్ల అవగాహన ,పరిశీలన పరిశోధన శక్తి, ఆసక్తిని పెంపొందించుకోవడం, ఫలితాలను రాబట్టడం, మూఢనమ్మకాలు శాస్త్రీయ భావనలను తొలగించుకోవడం కోసం జన విజ్ఞాన వేదిక కృషి చేస్తున్నదని అన్నారు. సమాజంలో నేడు పేరుకపోయినటువంటి మూఢ నమ్మకాలను పారద్రోలడానికి జన విజ్ఞాన వేదిక కంకణం కట్టుకొని నిబద్ధతతో పని చేస్తున్నదని తెలిపారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21న , జిల్లా స్థాయిలో నవంబర్ 28న, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12 13 14 తేదీలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో 8,9,10 వ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని పరీక్ష రాయవలసి ఉంటుందన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులందరికీ కూడా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే పాక శ్రీనివాస్ 9491820895 నెంబర్ లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంఐఎస్ఎఫ్ ఆర్డినేటర్ కార్తీక్ ,సిఆర్పిలు రమేష్ ,శ్రీనివాస చారి, కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమోదించాలి

**నెక్కొండ, నవంబర్ 3, ప్రభాతవార్త**



బీసీలకు 42శాతం విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుకై తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టాలని నెక్కొండ తహసిల్దార్ కు విజ్ఞాపన పత్రాన్ని అందించారు. బహుజన రాజ్యాధికార సమితి, బీసీ, ఎస్ సి, ఎస్ టీ, జేఏసీ కమిటీ,కొండా శ్రీశైలంబహుజన రాజ్యాధికార సమితి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ సోమవారం బీసీ 42శాతం రిజర్వేషన్ సాధన సమితి నెక్కొండ, మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బొమ్మెర బోయిన రమేష్ నెక్కొండ మండల్ బహుజనరాజ్యాధికార సమితి ఇంచార్జ్ ఆధ్వర్యంలో పొడిశెట్టి సత్యం సహకారం తో జరిగిన కార్యక్రమంలో బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, బీసీ, ఎస్ సి, ఎస్ టీ, జేఏసీ రాష్ట్ర కో ఆడినేటర్ ముంజాల రాజేందర్ గౌడ్ ఆదేశాల మేరకు బీసీ 42శాతం రిజర్వేషన్ సాధన సమితి జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్ బీసీ ఎస్ సి,ఎస్ టీ, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్,రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు,గౌడ సంఘాల సమన్వయ చైర్మన్ బాలరాజు గౌడ్ ఆదేశాల మేరకు ఈరోజు నెక్కొండ మండల తహసిల్దార్ కార్యాలయంలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని విజ్ఞపన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామగిరి యాదగిరి స్వామి పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**భూపాలపల్లి, నవంబర్ 03, ప్రభాతవార్త**



ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కట్టా రామచంద్రమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన యూనిట్ అధ్యక్షులు, నాయకులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రిటైర్ ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగులకు పి ఆర్ సి ని రివిజన్ చేయాలని, నగదు రహిత వైద్యమును అందించడంతోపాటు ప్రతి జిల్లా కేంద్రంలో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఇవ్వాలని, ప్రతి ఏడాది డిసెంబర్ 17న అఖిల భారత పెన్షనర్స్ డే గా ప్రభుత్వం ప్రకటించి అధికారికంగా నిర్వహించాలని కోరారు. సిపిఎస్ విధానం రద్దు చేయడంతో పాటు, మెడికల్ ద్వారా కారుణ్య నియామకాలను చేపట్టాలని రామచంద్రమూర్తి కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 7న ఇందిరాపార్కు వద్ద నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నాయకులు మెరుగు వెంకన్న, సయ్యద్ అక్బర్, గంగ సిరి రమణ, గోపు జగన్నాథరెడ్డి, నామాన్ని సంజీవరావు, నరసింహచారి, పుల్లారెడ్డి, కట్ల రమణారెడ్డి, రాజేన్నద్ర, పాపారావు, చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు చేసిన విచారణ చేపట్టని అధికారులు

**చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త**

స్మశానవాటిక స్థలం అన్యాక్రాంతం అయిందని ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా సంబంధిత రెవిన్యూ అధికారులు మాత్రం విచారణ చేపట్ట డం లేదని ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్ అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట గ్రామ శివారు నెంబర్ వన్ కాలనీలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాలనీ సమీపంలో 356/174 సర్వే నెంబర్‌లో సుమారు మూడు ఎకరాల పైగా స్మశానవాటిక స్థలం ఉండేదన్నారు. అట్టి స్థలం ఆక్రమణకు గురైందన్నారు. దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు జూన్ 3న ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసి నేలలు గడుస్తున్నా ఏమాత్రం పట్టింపు లేదన్నారు. సంబంధిత అధికారులు విచారణ గురించి అడిగితే ఒకరిపై ఒకరు చెబుతున్నారు తప్పా విచారణ మాత్రం సాగడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విచారణణ చర్యలు చేపట్టాలని లేని పక్షంలో కాలనీవా సులంతా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవాల్సి వస్తుందన్నారు. కాలనీపెద్దలు బర్ల దేవదాసు, కొనుకటి రమేష్, సాదు నర్సింగరావు, ఆకులపెల్లి ఉప్పలయ్య, నర్మెట్ట సాంబయ్య, జంగిలి రాజు, జంగిలి సమ్మయ్య, సాదు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్నబియ్యం బ్యాగుల పంపిణి

**నెక్కొండ, నవంబర్ 3, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం లో భాగంగా సోమవారం నెక్కొండ గ్రామపంచాయతీ పరిధిలోని ఈదునూరి రవి డీలర్ షాప్ నందు నిత్యవసర బియ్యం సంచులను మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామాలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల కోశాధికారి కొల్లి సుబ్బారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ డైరెక్టర్ బొమ్మరబోయిన రమేష్ యాదవ్,ఎర్ర బెల్లి సంపత్ రావుజనగాం సాయిలు సాంబరాజు సన్న బియ్యం లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు

**నల్లబెల్లిలో....**

అందరికి సన్న బియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం.....

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అందరికి సన్నబియ్యం కార్యక్రమంలో భాగంగా మండలంలోని రుద్రగూడెం గ్రామంలో రేషన్ కార్డు గల ప్రతి కుటుంబానికి సంచుల పంపిణీని నిర్వహించారు. సంచుల పంపిణీ కార్యక్రమంలో గ్రామ లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీతులు చెప్పడం కాదు నిధులు తీసుకురండి

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య

### ఇందిరమ్మ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం

**రేగొండ నవంబర్ 3 ప్రభాతవార్త :**

బిజెపి నాయకులు నీతులు చెప్పడం కాదని నిధులు తీసుకురావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య అన్నారు. బిజెపి నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి నిరసిస్తూ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇందిరమ్మ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇప్పకాల నరసయ్య మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం బిజెపిని గెలిపించాలని మాట్లాడడం హాస్యస్పదంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ నుండి ఎన్ని నిధులు తీసుకువచ్చారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకురాకుండా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలని అనడం ప్రజలు హాస్యాస్పదంగా తీసుకుంటున్నారని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే మీరేం చేస్తారని అడిగినందుకు దిష్టిబొమ్మ దగ్ధం చేయడం హేహమైనా చర్య అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి ఒక్క సీటు కూడా దక్కదని, ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా బిజెపి నేతలు తమ బుద్ధిని మానుకొని కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పున్నమి రవి, మేకల బిక్షపతి, భాస్కర్, రాజేష్, మేకల రవికుమార్, కోలపాక ప్రసంగి, భలే రావు రామారావు, కోలేపాక సాంబయ్య, ఏనుగు రవీందర్ రెడ్డి, మహమ్మద్ అస్లాం పాషా, జలీల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి

రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి.
నవంబర్ 20 నాటికి లక్ష్యం
మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలని ఆదేశాలు.
మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్
ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి.




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పాల్గొన్నారు.చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ....122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు.చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని



అన్నారు.టీమత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు.చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షి ంచాలని మంత్రి తెలిపారు.జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభియోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలక తీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు.చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ మాట్లాడుతూ జిల్లాలో 2 రిజర్వాయర్లు,8 పెరినియల్ చెరువులు 478 సీజనల్ చెరువులలో ఒక కోటి యాభై ఐదు లక్షల చేప పిల్లల పంపిణీ 6 10 2025 నుండి ప్రారంభిస్తు న్నాము అని తెలియజేయడం జరిగినది.ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి తోడేటి సల్మాన్ పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ప్రజావాణి ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అర్జీదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 46 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 08,పెన్షన్ 05, ఇతర శాఖలకు సంబంధించినవి 20 ధరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలను మరింత దగ్గర చేసేందుకే ప్రజావాణీ

–జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
–జిల్లా ప్రజావాణీలో 44 దరఖాస్తుల స్వీకరణ



**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** ప్రజావాణిలో వచ్చిన ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడం, సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణికి వచ్చిన 44 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎం విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,






ములుగు జిల్లా కేంద్రంలోని హోటల్ రాయల్ ప్లాజా వేదికగా పిఎం విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమల శాఖ, హైదరాబాద్ అభివృద్ధి, సౌకర్యాల కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ డిఎఫ్ఓ హైదరాబాద్ ప్రతినిధి దశరథ్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా జిఎం జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారి సిద్దార్థ రెడ్డి, ఎల్‌డిఎమ్ జయప్రకాశ్, సిపిఓ సర్దార్ సింగ్, ఎడ్, ఎస్‌సి కార్పొరేషన్ రవి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం పీఎం విశ్వకర్మ పథకంపై కళాకారులు, శిల్పకారులకు అవగాహన కల్పించడం.ఈ పథకం ద్వారా సాంప్రదాయ వృత్తిదారులు నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సహాయం, మార్కెట్ అనుసంధానాలు పొందే అవకాశం ఉంటుందని వివరించారు. అతిథులు పథకం యొక్క ప్రయోజనాలను వివరించి, అర్హత కలిగిన కళాకారులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారులు, పారిశ్రామికవేత్తలు,వివిధ శాఖల అధికారులు చురుకుగా పాల్గొన్నారు.

## ఈనెల నుండి సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం పర్యటన

–అధికారులు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** జిల్లా పరిధిలోని పలిమెల, మహాముత్తారాం మండలాల్లో ఈ నెల 8 నుండి 15వ తేది వరకు సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం పర్యటించనున్నందున అధికారులు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ముస్సోరి నుండి మొత్తం 12 మంది సివిల్ సర్వీసెస్ అధికారులు పర్యటన నిమిత్తం జిల్లాకు రానున్నారని, పలిమెల,



మహాముత్తారం మండలాల్లో వసతి, భోజన సౌకర్యాలు ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన ఉంటుందని, సంబంధిత శాఖలు విభాగాల వారీగా నోట్స్ సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల ఫీల్డ్ విజిట్ అనంతరం అధికారులు పర్యటనపై ఫీడ్ బ్యాక్, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కోసం నివేదికలను తయారుచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసులకు దక్కాల్సిన రిజర్వేషన్ ఫలాలు లంబాడ బంజరులకు ప్రభుత్వం కల్పిస్తుంది

**లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి**
**ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట మహా ధర్నా**
**ఐటీడీఏ పీఓకు వినతి పత్రం అందజేత**



**ప్రభాతవార్త ఏటూరునాగారం నవంబర్ 3 :** ఆదివాసులకు దక్కాల్సిన రిజర్వేషన్ ఫలాలు లంబాడ, బంజారాలకు ప్రభుత్వం కల్పిస్తుందని తెలంగాణ ప్రాంతంలో ఎస్టీ రిజర్వేషన్‌లో కొనసాగుతున్న లంబాడీ బంజారాలను షెడ్యూల్ ట్రైబల్ నుండి తొలగించాలంటు ఆదివాసి సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ పూనే ము శ్రీనివాస్ డిమాండ్ చేశారు .ఆదివాసీ సంఘాల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ(జేఏసీ) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం సోమవారం ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మహా ధర్నా నిర్వహించారు. ముందుగా వై జంక్షన్ వద్ద ఉమ్మడి జిల్లాల వ్యాప్తగా ఆదివాసీలు ఏకమై వైజంక్షన్ వద్ద ఉన్న కొమురం భీం విగ్రహానికి జేఏసీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైజంక్షన్ నుంచి ఐటీడీఏ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయం ముందు ఆదివాసీ సంఘాలు సుమారు రెండు గంటల పాటు ఎస్టీ జాబితాలో నుంచి లంబాడీలను తొలగించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ముందుగా ఆదివాసీ ప్రజా సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ ఆదివాసీలను ఉద్దేశించి మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342, 1, 2 ప్రకారం షెడ్యూల్ తెగల జాబితాను ప్రకటించడం, సవరణ చేయడం వంటి నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వం అడ్వైజరి కమిటీ అభిప్రాయం మేరకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మాణాల ఆధారంగా జరగాల్సి ఉందన్నారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా ట్రైబల్ అడ్వైజరి కమిటీ తీర్మాణాలు, అసెంబ్లీ, లోక్ సభ, రాజ్యసభ తీర్మాణం లేకుండా లంబాడీ, బంజారాలను అసైన్‌మెంట్ యాక్టు 108/1976 ద్వారా గెజిట్ విడుదల చేయడంతో అసలైన ఆదివాసీలకు దక్కాల్సిన రిజర్వేషన్ ఫలాలు లంబాడీ, బంజారలకు దక్కుతున్నాయని విమర్శించారు, అనంతరం పలువురుమాట్లాడుతూ ఐటీడీఏ పీఓ గవర్నర్‌కు నేరుగా లంబాడీలను తొలగించాలనే ఆదివాసీ డిమాండ్‌ను వివరించే అధికారం పి ఓ కు ఉందని గుర్తుచేశారు. 30 పేజీలతో కూడి వినతి పత్రంలో పొందుపర్చిన చట్టాలు, లంబాడీ ఎలా అక్రమంగా ఫలాలను పొందుతున్నారనే విషయాలను పొందు పర్చామన్నారు. దీనిని ప్రత్యేకమైన చొరవతో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి చేర వేయాలని వారు కోరారు. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ అధికారులు కేవలం లంబాడీ ఉద్యోగులకు, ప్రజలు మాత్రమే పనిచేస్తున్నారని, ఆదివాసీల కోసం పనిచేయడం లేదని విమర్శించారు. పోడు భూములకు హక్కు పత్రాలను పొందే అర్హత లంబాడీలకు లేకున్నప్పటికీ అధికారుల అతి ఉత్సహంతో వారికి హక్కు పత్రాలు మంజూరు చేస్తున్నా రన్నారు. ఏజెన్సీ సర్టిఫికెట్లు ఏ ఆధారంతో లంబాడీలకు తహశీల్దార్‌లు ఇస్తున్నారని తహశీల్దార్‌లు వివరించాలన్నారు. లంబాడీలకు మంజూరు చేసిన ఏజెన్సీ సర్టిఫికెట్లను తక్షణమే రద్దు చేయాలన్నారు. ఆదివాసీలు రోడ్డుపై బైఠాయించడంతో కిలోమీటర్ మేరా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది ,ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రాఐఏఎస్ ధర్నా వద్దకు చేరుకోగా ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పిఓకు అందజేశారు. ఈ విషయంపై స్పందించిన పీఓ చిత్రామిశ్రా మాట్లాడారు. ఇంత మంది ఆదివాసీలు ఏకం కావడం సమస్య ఎంత జఠిలమైందో అర్థం అవుతుందని, తప్పకుండా ప్రభుత్వానికి ప్రత్యేక మెసేంజర్ ద్వారా పంపించి వీలు అయినంత వరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పీఓ ఆదివాసీలకు హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో కార్యచరణ....సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఉట్నూరు ఐటీడీఏ, డిసెంబర్ 15న మన్ననూరు ఐటీడీఏ, డిసెంబర్ 29న భద్రాచలం ఐటీడీఏలను ముట్టడించ నున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు స్పందించని యెడల స్థానికి ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించి వంటవార్పు కార్యక్రమాలను చేపడు తామన్నారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో అసెంబ్లీలో తీర్మాణాలను చేయా లన్నారు. భూపాలపల్లి,మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలో సన్నాహాక సమావేశాలను ఏర్పాటు చేస్తామని నాయకులు వెల్లడించారు. ఈ మహా ధర్నాలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ ఊకే రవి, సంఘాల నాయకులు పాయం సత్యనారాయణ, వాసం రామకృష్ణదొర, కుర్స నర్సింహమూర్తి, గొప్ప వీరయ్య, కబ్బాక శ్రావణ్, రమణాల లక్ష్మయ్య, గుండు శరత్, కాపుల సమ్మయ్య, దాడ్ల నాగేశ్వర్‌రావు, వాసం రామకృష్ణ దొర, సోయం కామరాజు, పూనెం రామచంద్రు, వీరభద్రం, వాసం నాగరాజు, ఈసం స్వరూప, కల్తి కుమారస్వామి, పొడెం బాబు, చింత సర్వేష్, కుంజ రమాదేవి, సోయం కన్నరాజు పాల్గొన్నారు. కాగా. వైజంక్షన్ నుంచి ఐటీడీఏ వరకు నిర్వహించిన ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, వరంగల్ ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డి, ఏటూరునాగారం సీఐలు శ్రీనివాస్, ముత్యం రమేష్, శంకర్, ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డి, టీవి సూరి, రాజ్‌కుమార్, తిరుపతిరావు, సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.




## జాలింషా మృతికి కారణమైన డిఎఫ్ఓ, ఎఫ్‌డిఓలను తొలగించాలి


-వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి...
-50లక్షల పరిహారం చెల్లింలి ఒకరికి ఉద్యోగం కల్పించాలి..
-జిల్లా కలెక్టర్ వినతి పత్రం సమర్పించిన ప్రజాసంఘ నాయకులు

**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలమేల మండలం సెక్షన్ అధికారి జాలింషా మృతికి కారకులైన డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఎఫ్‌డిఓ సందీప్ రెడ్డిలను విధుల నుండి తొలగించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించినట్లు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ తెలిపారు. డీఎఫ్ఓ, ఎఫ్‌డిఓ గత వారం రోజులుగా సెక్షన్ అధికారిపై మానసికంగా, ఆర్థికంగా ఒత్తిడి చేసి హత్య చేశారని, వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఓ రైతు పోడు చేయాలని ఉద్దేశంతో 22 చెట్లను నరికి వేయగా డీఎఫ్ఓ నవీన్ రెడ్డి సెక్షన్ అధికారి అయిన జాలీంషాపై 80 వేలు ఫైన్ వేశారని, నిన్ను సస్పెండ్ చేస్తానని బెదిరించాడని, మరోవైపు ఎఫ్‌డిఓ సందీప్ రెడ్డి టీం బెదిరించి నిన్ను సస్పెండ్ చేస్తామని వేధించారని పేర్కొన్నారు. ఈ ఇద్దరి అధికారుల మధ్య ఒత్తిడి తట్టుకోలేక గోండు ఆదివాసి ఉద్యోగి అయిన జాలీంషా మానసిక హత్యకు కారణమైన అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి 50లక్షల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అటవి శాఖలో గిరిజన ఉద్యోగులు అంటే ఈ ఇద్దరు అధికారులకు గిట్టదని మీనాజీపేట్, దూదేకులపల్లె, అడివిశాఖ చెందిన గిరిజన సెక్షన్ అధికారులను, బీట్ అధికారులను సస్పెండ్ చేశాడని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డీఎఫ్ఓ చేసే ఆగడాలను తట్టుకోలే భయాందోళనకు గురవుతున్నారని, ఈ ఇద్దరు అధికారులపై సమగ్ర విచారణ జరిపించి విధులనుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కాళేశ్వరం పుష్కరాల సమయంలో అభివృద్ధికి 30 లక్షలు కేటాయించగా డిఎఫ్ఓ సుమారు ఐదు లక్షల పని చేయించి 25 లక్షలు స్వాహా చేశాడని, అదేవిధంగా టైగర్ స్కీం క్రింద జిల్లాకు 20 లక్షల నిధులు కేటాయించగా ఐదుగురు వాచర్లను నియమించాలి కానీ ఎటువంటి నియామకాలు జరపకుండానే ఆ నిధులను స్వాహా చేశాడని పేర్కొన్నారు. జిల్లాలో అటవీ శాఖకు చెందిన 9 రేంజ్ కార్యాలయాలు ఉన్నాయని, ఎండాకాలంలో ఫైర్ స్కీం కింద ఒక్క రేంజ్‌కు నాలుగు లక్షలు ప్రభుత్వం కేటాయించగా ఒక రేంజ్‌లో ఒక జీపు ఐదుగురు వాచర్లను నియమించవలసి ఉండగా అట్టి నియామకాలు లేకుండానే తొమ్మిది రేంజ్ కార్యాలయాల్లో డిఎఫ్ఓ ఆధ్వర్యంలో నిధులు స్వాహా అయ్యాయని పేర్కొన్నారు. కాటారంలో ఫారెస్ట్ చెక్ పోస్ట్ గతంలో ఒక లారీకి 50 ఉండగా ఈ డిఎఫ్ఓ వచ్చిన తర్వాత 200 రూపాయలు చేశాడని, ఈ డబ్బులకు ఎటువంటి లెక్క పత్రం లేదని, అలాగే టైగర్ మానిటరింగ్ ప్రోగ్రాం భూపాలపల్లిలో నిర్వహించి వంద మందికి భోజనం పెట్టి ఐదు లక్షల నిధులు దుర్వినియోగం చేశాడని చేశాడని ఆరోపించారు. కాళేశ్వరంలో ముక్తివనం అభివృద్ధి కోసం 15 లక్షలు మంజూరి కాగా అట్టి డబ్బులను ఒక యూనియన్ నాయకునినీ బినామీగా పెట్టుకుని 3 ఏసి పెట్టీ స్వాహా చేశారని, డీఎఫ్ఓ పెండ్లి ఖర్చుల కోసం ఒక రేంజి పరిధిలో 35 వేలు వసూలు చేశాడని, భూపాలపల్లి పరిధిలో పులుల పర్యవేక్షణకు 2025 సంవత్సరంలో ఐదు లక్షల కేటాయించారని, అలాగే కొయ్యూరు రేంజ్ పరిధిలో మూడు లక్షల 50 వేలు కేటాయించగా అట్టి డబ్బులు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. భూపాలపల్లి డిఎఫ్ఓపై విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరిపించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్‌కు వినతిని అందించిన వారిలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ముకులోత్ శ్రీనివాస్ నాయక్, హట్కర్ అక్కిరామ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా సమ్మయ్య నాయక్, మలహర్ మండల అధ్యక్షులు రేవెల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



# మండలంలో ఆహార భద్రత కూపన్ల దందా..?

**ఆహార భద్రత కూపన్ లో, రేషన్ డీలర్ల పాత్ర ఏంటి?.**
**రేషన్ డీలర్లు ఒక కూపన్ కి 50 .. చొప్పున అక్రమంగా వసూలు.**
**ఇదంతా చోద్యం చూస్తున్న అధికారులు**
**అంతా డీలర్ల చేతిలోనేనా...?**




**గోవిందరావుపేట ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎలాంటి ఆహార భద్రత కూపన్లు జారీ చేయలేదు. ప్రైవేటు వ్యక్తులు ఆహార భద్రత కూపన్లు అని, రెండు నెలల నుంచి జిల్లాలో ఉన్న డీలర్లతో కుమ్మక్కై ఆరు రూపాయల నుంచి 8రూపాయల వరకు డీలర్లకు ఆహార భద్రత కూపన్లు ఇచ్చారని, మండలంలో డీలర్లు చర్చ నడుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ డీలర్లు ఆహార భద్రత కూపన్ కలిగిన వారికి బియ్యం ఇవ్వాలి, ఈ నేపథ్యంలో బియ్యం తీసుకుపోవడానికి వచ్చిన వ్యక్తి కి ఆహారభద్రత కూపన్ మీకు ఇవ్వాలని, ప్రభుత్వం నుంచి వచ్చిందని ఇష్టానుసారంగా మండలంలో రేషన్ డీలర్లు కూపన్ తీసుకోవాలని, ఆహార భద్రత కార్డు ఉన్నవారిని, తీసుకోవాలని అనడంతో, ప్రభుత్వం ఎక్కడ కూడా ఆహార భద్రత కూపన్లు ప్రారంభించలేదని, కూపన్లు ఇస్తే ప్రభుత్వమే ఇస్తుందని, ఇవి ఎక్కడి అని పసర లో ఒక రేషన్ డీలర్ తో వాగ్వివాదం జరిగిందని సోమవారం విశ్వసనీయ సమాచారం.!!!...? రేషన్ డీలర్లు ఆహార భద్రత వ్యక్తి అతను స్థాయిని చూసి ఈ విధంగా కూపన్ కి నుంచి 30 రూపాయల నుంచి 50 రూపాయలు ప్రతి లబ్ధిదారు దగ్గర నుంచి వసూలు చేయడం జరుగుతుందని, గ్రామాలలో ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో అర్హులైన10208, రేషన్ కార్డ్, లబ్ధిదారులు ఉన్నారు. రేషన్ కార్డ్ లబ్ధిదారులు 9232, అంత్యోదయ రేషన్ కార్డు 976, కలిగిన వారు, ప్రతినెల బియ్యం తీసుకుంటున్నారు. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన లబ్ధిదారులకు ఆగస్టు నెలలో మండలానికి పదిహేడు వందల రేషన్ కార్డులు మంజూరు చేసింది. అలాగే ఇంకా ఎవరైనా ఉంటే మీ సేవలో అప్లై చేసుకోవచ్చని ప్రభుత్వం మీ సేవలకు అనుమతి ఇచ్చింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ఉండడంతో, ఆహార భద్రత కూపన్ బియ్యం తీసుకున్నటువంటి వారికి కూపన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కోడ్ ఉండడంతో సివిల్ సప్లై అధికారులు ఆహార భద్రత కూపన్ల పంపిణీ ఆగిపోయింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వమే ఆహార భద్రత కూపన్ అందరికీ అందేలాగా ఇవ్వాలని ప్రభుత్వం కృషి చేస్తుంది. మండలంలో కొంతమంది రేషన్ డీలర్లు ప్రవేట్ వ్యక్తులతో కుమ్మక్కై ఆహార భద్రత కూపన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

**డి. టి. సి. ఎస్. సివిల్ సప్లై అధికారి ములుగు రామ్ చందర్**

సివిల్ సప్లై అధికారి ని వార్తా ప్రతినిధి చరవాణిలో వివరణ కోరగా,ఆహార భద్రత కూపన్లను రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి పంపిణీ కార్యక్రమం చేపట్టలేదని, గోవిందరావుపేట మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఆహార భద్రత కూపన్లను, రేషన్ డీలర్లు కూపన్లను పంపిణీ చేస్తున్నారని,మా దృష్టికి వచ్చింది. ఎవరైతే ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి, కూపన్లను పంపిణీ చేస్తున్నారో, వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని డి.టి.సి. సి.ఎస్. చరవాణిలో తెలిపారు.

## నవీన్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధిలో కీలక మలుపు

నవంబర్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్ బంజార నగర్, స్వరాజ్ నగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి. ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెట్టిందని తెలిపారు. నవీన్ గెలుపుతో ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊపు వస్తుందని ఆయన పేర్కొన్నారు. పదేళ్లలో జరగని అభివృద్ధిని కేవలం రెండేళ్లలో చేసి చూపుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోంది అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులుగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.



ప్రజల మద్దతుతో జూబ్లీహిల్స్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు ,మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు పరమేష్, నాయకులు సందీప్, కాలేబ్, జగ్జీవన్, సమీర్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వాతావరణంలో మార్పుతో ధాన్యంలో పెరిగిన తేమ శాతం

(పరకాల ప్రభాత వార్త) వర్షాలకు, తోడుగ వాతావరణం మార్పు వల్ల ఎండిన ధాన్యం లో తేమశాతం (మ్యాచర్ )పెరిగిపోయిందని తేమశాతం ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ధాన్యం కొనుగోళ్ల కేంద్రంలో ధాన్యాన్ని ఆరబెట్టి తేమశాతం 17 కన్న తక్కువగా రాగానే మ్యాచర్ పరీక్షించి ధాన్యం కుప్పలు వేశారు. ధాన్యం కింద, పైన తార్పాలిన్లు, ప్లాస్టిక్ టూవర్లు వేసి ధాన్యం తడవకుండా భద్రపర్చారు. పెద్ద వర్షం కురిసిన ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే తుఫాన్ ప్రభావం వల్ల కురిసిన వర్షాలకు గాను వడ్ల ధాన్యంలో తేమశాతం బాగా పెరిగిపోయింది. 17 శాతం కన్న తక్కువగా ఉన్న మ్యాచర్ ఏకంగా 20 శాతానికి పైగా పెరిగిపోయింది.. అయితే ఆరబోసిన ధాన్యం మ్యాచర్ వచ్చిన తర్వాతనే ధాన్యం కుప్పలు చేశారు. అందువల్ల అధికారులు ఈ దిశగా ఆలోచించి 17 శాతం కన్న అధికంగా ఉన్న ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## వరద బాధితులను ఆదుకుంటాం

ప్రభాత వార్తా సుబేదారి:



హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ ఐఏఎస్ వరద ప్రభావిత ప్రాంతాల బాధితుల సహాయార్థం టీఎన్జీవో, టీజీవో, ట్రేస్సా,జిల్లా అధికారుల వెల్ఫేర్ సంఘం, పంచాయతీ రాజ్, భగీరథ మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్,ఐటిఐ తదితర సంఘాల సహకారంతో 500 నిత్యవసర సరుకుల కిట్స్ మరియు బెడ్ షీట్స్ పంపిణీ చేయుట కొరకు ఏర్పాటుచేసిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారికి కావలసిన నిత్యవసర సరుకులు మరియు బెడ్ షీట్స్ అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగులు సామాజిక బాధ్యతగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు ముందుకు వచ్చేలా చేసిన టీఎన్జీవో, టీజీవో, ట్రేస్సా, పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, తదితర సంఘాల నేతలను అభినందించారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ గారు టీఎన్జీవో మరియు టీజీవో నేతలను పిలిచి మన వంతుగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు సహాయం అందించాలని కోరడం తో వెంటనే ఉద్యోగులు మనస్ఫూర్తిగా ముందుకు వచ్చారని పేర్కొన్నారు. టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీజీవో అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస కుమార్, సహకార శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్రావు, డి ఆర్ డి ఓ పిడి మేన శ్రీనివాస్, ట్రేస్సా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట ఎమ్మార్వో బావుసింగ్,ఆసనాల శ్రీనివాస్ ,జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు డాక్టర్ ప్రవీణ్, బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికిల రాజేష్, పోలురాజు, దాస్య నాయక్, రాజ్యలక్ష్మి , ఎంపిడిఓ ల సంఘం కూతురు శ్రీనివాస్ రెడ్డి,, ల సంఘం రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దేశప్రజలకు భారత సైనికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

పరకాల నవంబర్ 3 (ప్రభాత వార్త)



రేవంత్ రెడ్డి దేశ ప్రజలకు, భారత సైనికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, పాకిస్తాన్ భారత్ పై దాడి చేసినా, భారత్ ప్రతిస్పందించలేదనే వ్యాఖ్యలు చేయడం భారతదేశ గౌరవాన్ని దెబ్బతీసే దుష్ప్రయత్నమే కాకుండా మన సైనికుల త్యాగాన్ని అపహాస్యం చేయడమేనని బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఒక ప్రకటనలో ఆరోపించారు. భారత దేశ గౌరవాన్ని అవమానపరిచేలా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వీర జవాన్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా, బాధ్యత గల స్థాయిలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రాజకీయ వేదికపై నుండి అవమానకర వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు.రేవంత్ రెడ్డి వెంటనే దేశ ప్రజలతో పాటు, భారత సైనికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## రైతులకు మద్దతు ధర కోసమే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు

పరకాల నవంబర్ 3 (ప్రభాత వార్త)

పరకాల నవంబర్ 3 (ప్రభాత వార్త)ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంటలకు మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా ఉండేవిధంగా పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. 8శాతం తేమతో రూ.8110 లకు పత్తి పంటకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుం దన్నారు. పత్తి, వరి, మిర్చి, మొక్కజొన్నలు, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందన్నారు. ఇప్పటికే ఎన్నో పథకాలతో ముందుకు పోతుందన్నారు. అనంతరం



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని సీసీఐ ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలిచింది అని చెప్పారు. గతంలో ఉచిత విద్యుత్, మద్దతు ధరలను అందించామని, ఇప్పుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతులకు రుణమాఫీతో పాటు సన్నవడ్లకు 500 బోనస్ కూడా ఇస్తోంది అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపును ఎవ్వరు ఆపలేరు

### కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి. జూబ్లీహిల్స్ ప్రచారంలో డాక్టర్ మడికొండ శ్రీను



పరకాల నవంబర్ 3 (ప్రభాత వార్త)

జూబ్లీహిల్స్ ఉఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆ నియోజకవర్గ పరిధిలోని పలు బూత్ లలో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లనుఅభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీచేస్తున్న పలు అభివృద్ధి పనులు సంక్షేమాలను ప్రజలకువివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒనగూరిందేమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలవుతున్నాయన్నారు. ఉచిత బస్ ప్రయాణం, ఉచిత కరెంట్,రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ తదితర పథకాలు అమలవుతున్నాయన్నారు. అలాగే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతుబంధు, రైతు భీమా పథకాలు కూడ అమలవుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు తప్పకుండా అమలు చేస్తుందన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. ప్రచారంలో ఏబూత్ కు వెళ్లిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

## పార్లమెంట్ లో బీసీ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి

నవంబర్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:బీసీలకు 42!! రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో త్రిమూర్తులు అనగా జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్, డాక్టర్ విశారదన్ మహారాజ్, రిటైర్డ్ ఐఏఎస్ టి. చిరంజీవులు, బాలాజ్ గౌడ్ గార్ల ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల తాసిల్దార్లకు విజ్ఞాపన పత్రాలను ఇవ్వడంలో భాగంగా సోమవారం నగరంలోని హన్మకొండ, వరంగల్ ఖిలా వరంగల్ తహసీల్దార్ గారాలకు బిసి, ఎస్సీ, ఎస్టీ జాక్ మరియు ఇంటలెక్చువల్ ఫోరం బిసి జాక్ అన్ని కుల సంఘాల నాయకులతో మెమోరాణం లు సమర్పించడం జరిగింది. 42 శాతం రిజర్వేషన్ బిల్లుని కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు వారి వారి ఎంపీల తో పార్లమెంటు లో బిల్లును పెట్టే విధంగా పోరాటం చేయాలని, ఈ బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చి ఈ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని అన్ని పార్టీలలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు, ఎంపీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు అందరూ కూడా ఒకే తాటిపైకి వచ్చి చాలా రోజుల నుండి అనగారిపోతున్న బీసీల భవిష్యత్తు కొరకు, భవిష్యత్తు తరాల పిల్లల కొరకు విద్య, ఉద్యోగం రంగాలలో మరియు స్థానిక సంస్థలలో తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చి బీసీల ఓట్లతో గెలిచి ప్రస్తుతం బీసీలను మోసం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం మీటింగ్ పెట్టి అందరిని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి కూడా వారు కోరుకున్నట్లు దేశంలోని ప్రజలు ఎవరు డిమాండ్ చేయనప్పటికీ అగ్రవర్ణాల కొరకు 10 శాతం రిజర్వేషన్ ఎలా తెచ్చారో అదే విధంగా 42!! బీసీ రిజర్వేషన్ కూడా చట్టం చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్పించి బీసీలకు న్యాయం చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ చైర్మన్ అయిన డాక్టర్ చందా మల్లయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా నేడు అన్ని జిల్లాలలో కలెక్టర్ గారాలకు కూడా విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడం జరుగుతుంది. కావున బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్యవర్గము, మహిళలు, విద్యార్థులు, మేధావులు అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, బిసి జాక్ కన్వీనర్ తిరునహరి శేషు, బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కే.వీరస్వామి, ఇంటలెక్చువల్ ఫోరం కో ఆర్డినేటర్ మండల పరశురాములు, తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గైని రవీందర్, బిసి ఎస్సీ ఎస్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ మేకల సుమన్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ బుర్ర దామోదర్ గౌడ్, బిసి ఎస్సీ ఎస్టీ జాక్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు గుగులోత్ రాజన్న నాయక్, కేంసర్తి నాగరాజ్, కే. విక్రమ్, రాంబాబు, తిరుపతి, రవి, రాజు బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు పాల్గొన్నారు.

# మత్తడి ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

**వరంగల్ సిటీ అక్టోబర్ 2 ప్రభాతవార్త**



చిన్న వడ్డేపల్లి మత్తడి ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ శివనగర్ పల్లవి హాస్పిటల్ ప్రాంతం, చిన్న వడ్డేపల్లి చెరువు, రామన్న పేట గాంధీ బొమ్మ ప్రాంతంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ వరంగల్ శివనగర్ ప్రాంతంలో పర్యటించి ఇక్కడ నిర్మించిన డక్ట్ ను పరిశీలించి మాట్లాడుతూ భారీ వర్షంవల్ల వరద నీరు గమనాన్ని మార్చుకొని( డైవర్ట్ అయి) కాలనీలోకి చేరడం జరిగిందని, అసంపూర్తిగా ఉన్న డక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేసి నీటిని డక్ట్ లోకి పంపించాలని అధికారులకు సూచించారు. చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో వరద నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో మత్తడి వైపు కాకుండా వేరే ప్రాంతంలో అధికారులు ఎల్ బి నగర్ ప్రాంతం ఒక ప్రత్యేక మార్గాన్ని( తూము) ఏర్పాటు చేశారని దీనివల్ల భారీ వర్షం నమోదు అయ్యే క్రమంలో కాలనీ లతో ముంపుకు గురి అవుతున్నాయని ఇట్టి చర్యను అరికట్టడానికి మేయర్ కమిషనర్లు అధికారులతో చర్చించారు. చిన్న వడ్డేపల్లి చెరువు మత్తడి వద్ద (సి కె ఎం సమీపం లో)బ్రిడ్జి పునర్ నిర్మించడం తో పాటు వెడల్పు (విస్తరణ) చేయాల్సిన అవసరం ఉంటుందని ఇందుకోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. నష్టపరిహారం ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి అర్హ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ సంతోష్ బాబు ఇరిగేషన్ ఈ ఈ కిరణ్ ఏ సి పి ప్రశాంత్ ఇరిగేషన్ డి ఈ హర్షవర్ధన్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**భీమదేవరపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త:**



వరి కొనుగోలు కేంద్రాలను ఎల్కతుర్తి మార్కెట్ చైర్మన్ సంతాజి ప్రారంభించారు. సోమవారం రోజున ఎంపీడీవో వీరేశం ఆధ్వర్యంలో కొత్తకొండ వంగర మాణిక్య పూర్ భీమదేవరపల్లి గ్రామాల వరి ధాన్యకేంద్రాలను అనంతరం వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియం చేసుకోవాలని ఏ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాకు2389 రూపాయలు, ప్రభుత్వం ద్వారా రైతుల ఎకౌంట్లోకి అందజేయబడుతుందని అన్నారు. రైతుల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, మార్కెట్ డైరెక్టర్ మొండయ్య , డబ్బా శంకర్, ఉల్లాల రమేష్, ఏ ఈ ఓ కమలహాసన్, నాగరాజ్, సుమలత సిసిఎస్ లు సదానందం ,అశోక కరుణాకర్, పద్మ , అమరావతి కవిత పద్మ కమల సోని అధ్యక్షురాలు షబీనా కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**భీమదేవరపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త:**

ఏ కెవిఆర్ కళాశాల ఆధ్వర్యంలోజాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. సోమవారం రోజున ఏ కెవిఆర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం భీమదేవరపల్లి, కొత్తకొండ, చంటయ్యపల్లి గ్రామాలలో ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి బిక్షపతి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో యువత నాయకత్వ లక్షకాలను అలవర్చుకునే విధానాన్ని, యువత ప్రస్తుత పరిస్థితులలో సైబర్ క్రైమ్ లపై, సెల్ ఫోన్ల యోగం పై కలిగే ఇబ్బందుల వల్ల ఏర్పడిన సమస్యలను ఎదుర్కొనే విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీకాంత్, గ్రామపంచాయతీల కార్యదర్శులు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు, గుంటి ఓదెలు, భారతి, అధ్యాపక బృందం, సిబ్బంది , కళాశాలవిద్యార్థులుతదితరులు పాల్గొన్నారు



## జాతీయ అవార్డుకు ఎంపిక

**భీమదేవరపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త:**



కొత్త పల్లిగ్రామానికి చెందిన మండల సురేందర్ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. భారతీయ దళిత సాహిత్య అకాడమీ 41వ జాతీయ సదస్సు ఢిల్లీలో డిసెంబర్ 12 ,13 తేదీల్లో నిర్వహిస్తారని జాతీయ దళిత సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ ఎస్ సుమ నక్షార్ తెలిపారు. సామాజికవేత్త బీసీ ఉద్యమ నాయకుడు అనేక సామాజిక పోరాటాలు చేసిన మండల సురేందర్ మహాత్మ జ్యోతిబాపూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు 2025 ఎంపికైనట్లుగా తెలిపారు.

## నిలిచిపోయిన రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు

### ఎంపీ కడియం కావ్య ను కలిసిన గ్రామ ప్రజలు

**వరంగల్ సిటి నవంబర్3 ప్రభాతవార్త**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి లోని ఆదర్శ నగర్,జానీపీరీల్ రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు గత కొన్ని నెలలుగా నిలిచిపోయినందున గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ను డివిజన్ లోని పలు గ్రామాల ప్రజలు కలిసి సమస్యను విన్నవించారు.రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు గత కొన్ని నెలల క్రితం నిలిపి వేయడం వలన వాహనాల రాకపోకలు జరిగి గుంతల మాయంగా మారిందని అన్నారు.దాని వలన కొన్ని నెలలుగా ప్రయాణికులు ఇబ్బందులు పడ్డ సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులు పట్టించు కోలేదని తెలిపారు.గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు గుంతలో పడి ఒక వ్యక్తి మరణించిన విషయాన్ని తెలియజేశారు. ప్రస్తుతం కాలినడకన రాకపోకలు కూడా ప్రమాదకరం గా మారిందని ఈ సమస్యపై స్పందించి త్వరగా పరిష్కరించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు వినతి పత్రం అందజేశారు.




## రిటైన్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోండి

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

**వరంగల్ సిటీ నవంబర్3 ప్రభాతవార్త**



ఆక్రమణలకు గురైన నాలా ప్రాంతాల్లో శాశ్వత ప్రతిపాదికన రిటైన్ వాల్ నిర్మాణాలు చేయడానికి చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం హన్మకొండ పరిధిలో వరద ముంపు కు గురైన ప్రాంతాలలో కమిషనర్ చాహాత్ బాజ్ పాయితో కలసిమేయర్ క్షేత్రస్థాయిలో కాకతీయ కాలనీ ఫేస్ 1, 2 ప్రాంతాల్లో పర్యటించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కాలనీ పరిసరాల్లో ఎన్ని గృహాలు వరద ముంపుకు గురైన, వాస్తవ సమాచారాన్ని పక్కా గా నమోదు చేయాలని మేయర్ ఎన్యూమరేటర్ లకు సూచించారు. ఈ ప్రాంతంలో గల ప్రధాన నాలా జిల్లాస్థాయి కమిటీ ప్రతిపాదించిన విధంగా విస్తరణ చేయాలని, భౌతికం గా పరిశీలించి నాలా ఆక్రమణ లు ఉంటే గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల నగర పర్యటనలో ఆదేశించిన విధంగా అట్టి అక్రమాలను తొలగించి శాశ్వత ప్రతిపాదికన నాలా వెంట రిటైన్ వాల్ నిర్మించేలా చర్యలు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చీకటి శారద ఆనంద్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ సంతోష్ బాబు ఏ ఈ హరికుమార్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి లో పని చేసే కార్మికులను పర్మినెంట్ చేయాలి

### గజ్జ చందు తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం జిల్లా కన్వీనర్

**వరంగల్ సిటి నవంబర్3 ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్ సోర్సి ంగ్,కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన 6 గ్యారంటీల పథకాలలో భాగంగా కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి కార్మికులందరికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.అనంతరం తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్స్ గజ్జ చందు,మైదం రవన్న లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఎంజీఎం హాస్పిటల్,సికేఎం హాస్పిటల్,మిషన్ హాస్పిటల్,వివిధ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్ సోర్సి ంగ్,కాంట్రాక్ట్ కార్మికులందరూ చాలీచాలని జీతాలతో అనేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించడం చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు.కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి కార్పొరేషన్ రూపకంగా కార్మికుల అందర్నీ రిక్రూట్మెంట్ చేసి ప్రతి ఒక్క కార్మికుడికి కనీస వేతనం 26 వేలు అందజేయాలని హనుమకొండ కలెక్టర్ ను కోరారు. ఎంజీఎం హాస్పిటల్ ఔట్ సోర్సి ంగ్,కాంట్రాక్టు కార్మికులు,తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం నాయకులు జినూక పవన్ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.



## శివనామస్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

బచ్చన్నపేట, నవంబరు 3 (ప్రభాతవార్త) : కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గ్రామంలో సిద్దేశ్వరస్వామి దేవస్థానంతో పాటు మండలంలోని అన్ని శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.



వేకువజాము నుంచే భక్తజనం పూజలు చేసేందుకు శివాలయాలకి తరలివచ్చారు. సిద్దేశ్వర ఆలయంలో తెల్లవారుజాము నుండే భక్తులు రద్దీగా ఉన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతున్నాయి. కార్తీక సోమవారం రోజున ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివలింగానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచదార, కొబ్బరి నీరు, పసుపు, గంధంతో విశేష అభిషేకాలు నిర్వహించారు. మహిళా భక్తులు ఆలయంలో ప్రత్యేకంగా దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో దీపదానం చేయడం అత్యంత పుణ్యప్రదంఅని తెలిపారు. భక్తులు కార్తీక పురాణాన్ని పఠించడం లేదా వినడం చేస్తారు.

– ప్రత్యేక అలంకరణ..:

స్వామివారికి వివిధ రకాల పూలు, తులసి దళాలు, గంధంతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. ఈ పవిత్రమైన రోజున ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగుతోంది. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర స్వామి దేవస్థానం ఈవో చిందం వంశీ, ఆలయా సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీకాంత రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, అర్చకులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలోనే మెరుగైన వైద్యసేవలు

బచ్చన్నపేట, నవంబరు 3 (ప్రభాతవార్త) : ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని, ప్రజలు ఉపయోగించుకోవాలని డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ కె.మల్లికార్జున్ రావు అన్నారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని



ఆకస్మికంగా డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ మల్లికార్జున్‌రావు సందర్శించి తనిఖీచేశారు. ఇందులో భాగంగా పేషంట్ల నుంచి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్పిటల్‌లో అన్ని సౌకర్యాలు, మందుల కొరత గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సృజన, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సిద్ది సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ ఉమా, డాక్టర్ క్రాంతిస్వరూప్, హెడ్‌నర్స్ లక్ష్మీ, రేడియో గ్రాఫర్ సలీం, ఫార్మసిస్టు సుకన్య, శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం ఎకరానికి 30వేలు ఇవ్వాలి

### - నష్టపరిహారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటు
### - బీజేపీ నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, నవంబరు 3 (ప్రభాతవార్త) : మొంథా తుఫాన్ వలన దెబ్బతిన్న పంటలకు పంట నష్టపరిహారం ఎకరానికి రూ.30వేలు ఇవ్వాలని బిజెఎల్పీ నేత, బిజెపి నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో గద్ద కుమారస్వామి అనే రైతుకు సంబంధించిన పంట పొలాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడితో కలిసి మొంథా తుఫాన్‌కు నష్టపోయిన పంటను నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు పండించినటువంటి పంట చేతికి వచ్చిన తర్వాత మొంథా తుఫాన్ కి పూర్తిగా నేలమట్టం అయ్యింది. ఐతే గ్రామంలో ఎటువంటి పంట నష్టంజరగలేదని అధికారులు పంటనష్టం వివరాలు పంపించకపోవడం, తీరా ఇక్కడికి వస్తే పూర్తిగా పంటనష్టం జరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కానీ అధికారులు పంపిన దానిలో గ్రామంపేరుగాని రైతు పేరు గాని లేకపోవడం వలన రైతుకు జరిగిన నష్టం ఎక్కడ లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదులక్షల ఎకరాల పంటనష్టం జరిగిందని ప్రభుత్వం ఒకవైపు చెబుతుండగా కానీ 10లక్షల ఎకరాల పంటనష్టం జరిగిందని రైతుసంఘాలు చెబుతున్నాయన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నిఎకరాల పంటనష్టం జరిగిందో.. నష్ట పరిహారం ఎప్పటిలోగా ఇస్తారో ప్రభుత్వం ఇంకా ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. కేవలం నష్టపరిహారం ఇస్తామని పేపర్ ప్రకటనలు తప్ప ఇంతవరకు రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం చాలా బాధాకరం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఎకరానికి 20వేలు నష్టపరిహారం ఇవ్వాలని గత ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మీరు ఈరోజు ముఖ్యమంత్రి అయిన తర్వాత కేవలం రైతులకు నష్టపరిహారం 10వేలు ఇస్తానని చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రతిరైతు కు ఎకరానికి 30వేలు నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్‌చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మినర్సయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమరాణి, రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్, బల్ల శ్రీనివాస్, బేజడి బీరప్ప, మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, చిమ్మూల నరేందర్ రెడ్డి, కురెళ్ళ వెంకన్న, శశిధర్‌రెడ్డి, మండల నాయకులు పెండెం నాగేష్, చక్రపాణి, రమేష్, వెంకటేష్, రాంబాబు, సాంబయ్య పాల్గొన్నారు.



జనగామ వార్త

## రాష్ట్రంలో ఫసల్‌బీమా యోజన పథకం అమలుచేయాలి

### - ప్రభుత్వం పంటనష్టపరిహారం వెంటనే చెల్లించాలి
### - బీజేపీ నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నర్మెట, నవంబరు 3 (ప్రభాతవార్త) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని, అదేవిధంగా భారీ వర్షాభావంతో పంటనష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ ఫ్లోర్ లీడర్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షులు ధరావత్ రాజ్‌నాయక్ ఆధ్వర్యంలో తుఫాన్‌వల్ల వర్షాలతో నష్టపోయిన పంటలను, వర్షంవల్ల 120గొర్లు కొట్టుకుపోయిన రైతును బిజెపి ఫ్లోర్ లీడర్ నిర్మల్ శాసనసభ్యులు అల్లేటి మహేశ్వర్‌రెడ్డి



పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ "మొంథా తుఫాను ప్రభావం వలన చేతికొచ్చిన పంటలు నేలపాల య్యాయని, ప్రకృతి వైపరీత్యాలవల్ల పంటలకు నష్టం జరిగినప్పుడు, అన్నదాతలను ఆదుకోవడానికి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన(పిఎంఎఫ్‌బీవై) పథకాన్ని రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని, నష్టపోయిన పంటలని సంబంధిత అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి రైతులను ఆదుకోవాలని, ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, తెగిపోయిన అంతర్గత రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రమేష్, కిషన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగుని సురేష్, రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప, బల్ల శ్రీనివాస్, శశిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమారాణి, మాజీ జిల్లా కార్యదర్శి సోకం అనిల్‌కుమార్, భైరపుని ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు రంగుమురళి, పొతెల్లి రాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు రాజబోయిన జహంగీర్, మెతుకు సిద్దులు, బిజెపి మండల ప్రధానకార్యదర్శిలు చెవుల రాజు, ధరావత్ వినోద్, మండల కార్యదర్శి పొతూరి నారాయణరెడ్డి, గోపాలవారి బీజేవైఎం మండల అధ్యక్షులు బొల్లం అవినాష్, భూత్ అధ్యక్షులు శివ, కూటం హరిబాబు, రమేష్, శేఖర్, సోషల్ మీడియా మండల కన్వీనర్, మోహన్ భాష, బనోత్ శేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకుడు

బచ్చన్నపేట, నవంబరు 3 (ప్రభాతవార్త) : బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పరదె భీమేష్ బచ్చన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం నా వంతుగా కృషి చేస్తానని భీమేష్ తెలియజేశారు.



## టెన్త్ విద్యార్థులకు వార్షిక ఫీజు చెల్లింపు

నర్మెట, నవంబరు 3 (ప్రభాతవార్త) : హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారు నర్మెట మండలం వెల్దండ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్ష ఫీజును సోమవారం ఎంఈఓ మడిపల్లి ఐలయ్యకు చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు డాక్టర్ రవళి, డాక్టర్ పెద్ది శ్రీకాంత్, ఈ. అమృత మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఇష్టంతో చదివి అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి

నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలని ఏఐఎస్‌ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి ప్రార్థసారథి, పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయిందన్నారు. కేసీఆర్‌ను గద్దె దించే పోరాటల్లో ఈ వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయి.గత ప్రభుత్వం చేసిన తప్పిదలు మేము చేయమన్నారు. పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని,విద్య రంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ



రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపొగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా,ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపుతూన్నారన్నారు.ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ,ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్న తీరు రేవంత్ రెడ్డి చేతగాని తనానికి నిదర్శనమన్నారు.ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ,ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని మరియు జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు జిల్లా నాయకులు పాలక పవన్, టౌన్ నాయకులు ఈశ్వర్, డివిజన్ నాయకులు సందీప్,( శీనివాస్, సంపత్,మహేష్ పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు ఫీజురియంబర్స్‌మెంట్ చెల్లించాలి

నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త



ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బిల్లులను చెల్లించాలని కోరుతూ సోమవారం పలు కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఫెడరేషన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్ పిలుపు మేరకు బంద్ పాటించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రామరాజు, సిద్దార్థ కళాశాల పరమేశ్వర్, ఆచార్య కళాశాల జే.సాగర్, మాతృశ్రీ కళాశాల తిరుపతిలు పాల్గొన్నారు.

## పాపయ్యపేట గ్రామాన్ని సందర్శించిన డీపీవో

చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త



జిల్లా పంచాయతీ అధికారిని కల్పన సోమవారం మండలంలోని పాపయ్యపేట గ్రామాన్ని సందర్శించారు. స్థానిక గ్రామపంచాయతిలోని రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. అలాగే గ్రామంలో గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిపివో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నెరవేర్చాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి కార్యదర్శి రాజు, జిపిఎ నరేందర్, సిబ్బంది ఐలయ్య, శ్రీనివాస్, యాకయ్య తదితరులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, నవంబర్ 3, ప్రభాతవార్త

గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. చిన్నపిల్లలకు టీకాలు వేయించేవిధంగా చేయాలన్నారు. టీబీ, క్యాన్సర్ వ్యాదుల నమోదు చేయాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్ నర్సు జ్యోతి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు కత్తి సరస్వతి, విజయలక్ష్మి, ప్రభాతవతి, రజిత, బుజ్జమ్మ, కోమల, సునిత, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ఘనంగా మాలాదారణ

నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి దీక్షా చెప్పట్టే మాలాదారులు రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్నది.కార్తీక సోమవారం ఒక్కరోజే 86 మంది స్వాములు అయ్యప్పదీక్షా చేపట్టారు.ఐతే అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,అధ్యక్షుడు సైపా సురేష్ ఆధ్వర్యంలో దేవాలయ సిల్వర్ జూబ్లీ మహోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు.మాలధారణ చేపట్టిన స్వాములకు దీక్షా నియమాలను దేవాలయ ప్రధాన అర్చకులు దేవేష్ మిశ్రా వివరించారు.ఈ నెల 5 న కార్తీక పౌర్ణమి వేడుకలు,పడిపూజ,సామూహిక సత్యనారాయణ వ్రతం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ మండల పూజల మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అయ్యప్పస్వామి దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల 5 కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం చేపడుతున్నామని పేర్కొన్నారు.అదే రోజు కార్తీక దీపోత్సవం,అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ కార్యక్రమం చేపడుతున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు సైపా సురేష్ తెలిపారు.

# భగవద్గీతపై విస్తృత ప్రచారం

చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త

ఆధ్యాత్మిక చింతన దైవ భక్తిని పెంపొందించే సన్మార్గంలో ప్రయాణించేందుకు భగవద్గీతపై పలు గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. త్రైత సిద్ధాంతం, ప్రభోద సేవా సమితి,హిందు జ్ఞాన వేదిక జిల్లా కమిటి అధ్యక్షులు ఓంప్రకాష్ ఆచారి ఆధ్వర్యంలో మండలంలోని పదహారుచింతల్‌తండా గ్రామంలో దీనిపై ప్రచారం చేపట్టారు. భగవద్గీతకు వేలాది సంవత్సరాల చరిత్ర ఉందని అలాంటి భగవద్గీతను అనుసరించడం ఎంతో మంచిదన్నారు. విశ్వానికి దైవమైన శ్రీకృష్ణుడి బోధనలు, సిద్ధాంతాలు, నియమాలు పాటించడం ఎంతో మంచిదన్నారు. కిరణ్‌ఆచారి, రమణాచారి, విక్రమ్, అక్షయ, రోహిణి, బోడ వీరన్న, శిరిష పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోకు సన్మానం

చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలం నూతన ఎంపీడీవో వెంకటసాయి శివానందును సోమవారం స్థానికులు సన్మానించారు. ఇటీవల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మండల పరిషత్ కార్యాలయంకు చేరుకొని ఎంపీడీవోను కలిసి షాలువతో సన్మానించారు .. యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్‌కుమార్, నాయకులు కందిక సునీల్‌కుమార్, జంగిలి సంపత్, ఈసంపల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న డిఏలు వెంటనే చెల్లించాలి

**-టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు**

నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన ఐదు పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. నవంబర్ 2025 సోమవారం వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండల కేంద్రంలో టి యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు కొండవీటి శౌరి, అసంతీన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఉద్యోగం చేసి పదవి విరమణ ఆయన ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన బెనిఫిట్స్ రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు



గురి అవుతున్నారని సర్వీస్ కాలంలో వేతనం నుంచి కొంత మిగిల్చుకొని గ్రాడ్యుటి ప్రావిడెంట్ ఫండ్ జనరల్ ఇన్సూరెన్స్ సరెండర్ లీవ్ లకు సంబంధించిన డబ్బులు వెంటనే ప్రభుత్వం చెల్లించాలన్నారు. అదేవిధంగా వరంగల్ జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రహసనంగా మారిందని విద్యార్థులు ఉన్న పాఠశాలల అవసరమేరకు కాకుండా ఆశ్రిత పక్షపాతంతో సర్దుబాట్లు జరిగాయని వీటిని వెంటనే సరిదిద్దుకోకపోతే రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుటిఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి నూతన కమిటీ బాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధార గణేష్, రాష్ట్ర సాహధ్యకులు జాటోత్ లక్పతి ,హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి వెంకటేశ్వరరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు చెడుఒక కృష్ణమూర్తి మహబూబబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ రమేష్, నర్సంపేట పట్టణ టి యుటిఎఫ్ అధ్యక్షులు సంధ్యని వెంకటేశ్వరరావు, వర్ధిల్లి సతీష్ కుమార్, మన్నె బాబు, విజయరాణి, కళ్యాణ్ కుమార్, పత్తి నరసింహారెడ్డి, గుండె లక్ష్మయ్య, ఏ ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర కోసం సిసిఐ కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**బాల మురుగన్ ఇండస్ట్రీలో సీసీఐ కేంద్రం ప్రారంభం**



**చిట్యాల, నవంబర్ 3 ప్రభాతవార్త :** రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులకు పత్తి ఉత్పత్తులను విక్రయించకుండా, సీసీఐ కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ బాలమురుగన్ ఇండస్ట్రీస్ కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ప్రైవేటు వ్యాపారస్తులను అనుమతించొద్దని అధికారులను ఆదేశించారు. పత్తి ఉత్పత్తులను విక్రయించబోయే రైతులు తేమశాతాన్ని తగ్గించి, కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. సీసీఐ కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలను మెరుగుపరచాలని అన్నారు. రైతులు సీసీఐ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి షరీఫ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఎండి రఫీ, మార్కెట్ యాజమానులు బచ్చు భాస్కర్, సాయి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి కొమురయ్య, జిల్లా మండల నాయకులు కిష్టయ్య, పుల్లూరి సతీష్ బుర్ర శ్రీనివాస్, గుర్రం తిరుపతి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, గంగాధరి రవీందర్, చిలుముల రాజమౌళి, క్యాతం మార్కండేయ, కామి డీ రత్నాకర్ రెడ్డి, మన్యం శ్రీనివాసరావు, ఆకుల ఆది రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు .




## శ్రీ చైతన్య స్కూల్ పై ఆర్.టి.ఓ కు ఫిర్యాదు

**భూపాలపల్లి, నవంబర్ 03, ప్రభాతవార్త**



భూపాలపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆర్ టి ఓ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొతుకు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శ్రీ చైతన్య స్కూల్ వ్యాన్ లో సెట్టింగ్ కెపాసిటీకి మించి విద్యార్థులను ఎక్కించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆ పాఠశాల స్కూల్ వ్యాన్లకు సంబంధించి కేవలం ఒకే క్లీనర్ తో నడిపిస్తున్నారని, మిగతా స్కూల్ వ్యాన్లకు క్లీనర్లు లేరని తెలిపారు. స్కూల్ వ్యాన్ లో తప్పనిసరిగా ఉండవలసిన ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్ పూర్తిగా లేవు అన్నారు. విద్యార్థుల వద్ద వ్యాన్ ఫీజుల పేరు మీద వేలాది రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నప్పటికీ సిట్టింగ్ కెపాసిటీ మించి విద్యార్థులను వ్యాన్ లో ఎక్కువమందిని తరలిస్తూ విద్యార్థులను నిలబెడుతున్నారని తెలిపారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమడుతున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం నడిపిస్తున్న స్కూల్ వ్యాన్లను తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, దేవేందర్, వంశీ, పవన్, కర్ణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ బందోబస్తు నిర్వహిస్తాం

**భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు**



**రేగొండ నవంబర్ 3 ప్రభాతవార్త :** నేటి నుంచి జరిగే బుగులోని జాతరలో భారీ బందోబస్తు నిర్వహిస్తామని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు అన్నారు. సోమవారం రేగొండ మండలంలోని తిరుమలగిరి శివారులో జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరను భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు సందర్శించారు. జాతర పరిసరాలను పరిశీలించారు. ఎక్కడెక్కడ పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు అని స్థానిక సిఐ కరుణాకర్ రావు ను అడిగి తెలుసుకున్నారు. గుట్టపై ఉన్న వెంకటేశ్వర స్వామి గుహను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు మాట్లాడుతూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బంధబస్తు నిర్వహిస్తామని తెలిపారు. 150 మంది పోలీసు సిబ్బంది, 25 మంది ఎస్ఐ ఆపై అధికారులతో, 25 మంది స్పెషల్ పోలీసులతో బంధ బస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడతామని అన్నారు. చైన్స్ స్నాచింగ్, జేబు దొంగల నుండి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, ఘనపూర్ సిఐ కరుణాకర్ రావు, రేగొండ ఎస్సై రాజేష్, సెకండ్ ఎస్ఐ త్రిలోక్ నాథ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, జాతర చైర్మన్ రమణారెడ్డి, మాజీ చైర్మన్ కట్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్

**వృధాగా పారుతున్న తాగునీరు**

**పట్టించుకోని అధికారులు**

**రేగొండ నవంబర్ 3 ప్రభాతవార్త :** మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. రేగొండ మండల కేంద్రంలోని రావులపల్లి లో గత కొన్ని రోజులుగా పైప్ లైన్ లీకేజీ అయి తాగునీరు వృధాగా పోతుంది. పైప్ లైన్ పగిలి నీరు రోడ్డు మీద పారుతూ గత కొన్ని రోజులుగా బురదమయంగా మారింది. ఈ నీటి గుంతల్లో దోమలు ఈగలు చేరి గ్రామస్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గ్రామస్తులు రోగాల బారినపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పైప్ లైన్ లీకేజీ సరి చేయాలని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ ఏఈ మండలంలో కానరావడంలేదని, ఒక్కరోజు కూడా మండలానికి కానీ, గ్రామానికి కానీ రావడం లేదని గ్రామ ప్రజలు, మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మిషన్ భగీరథ అధికారులపై చర్యలు తీసుకొని, పైప్లైన్ లీకేజీలను సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలి

**భూపాలపల్లి, నవంబర్03, ప్రభాతవార్త**



భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్నటువంటి సమస్యలపై జిల్లా కలెక్టర్ మరియు హాస్పిటల్ సూపరిటెండెంట్ కు సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. వారం రోజులు గడుస్తున్నా హాస్పిటల్ యొక్క సమస్యలు పెరుగుతున్నాయి తప్ప వాటి పరిష్కారం కావడం లేదని సోమవారం జిల్లా కలెక్టర్ సమక్షంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్ లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి హాస్పిటల్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వ్రాసిన వినతిపత్రం ను భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్దన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్ కు అందించడం జరిగింది.

## కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక బస్సులు

**భూపాలపల్లి, నవంబర్ 03, ప్రభాతవార్త**

కార్తీక మాసం పర్వదినం సందర్భంగా భూపాలపల్లి ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులను పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం, బొగ్గులోని జాతరకు భక్తుల సౌకర్యం నిమిత్తం నడిపించడం జరుగుతుందని డిపో మేనేజర్ ఇందు వెల్లడించారు. ప్రతిరోజు నడిచే రెగ్యులర్ సర్వీసులతోపాటు అదనంగా భూపాలపల్లి డిపో ప్రధాన సెక్టర్ అయిన భూపాలపల్లి కాళేశ్వరం రూట్ లో 5 అదన బస్సులు 25 అయినప్పుడు ట్రిప్స్ నడిపించడం జరుగుతుందన్నారు. ఈనెల 4 5 తేదీలలో బస్సు సర్వీసులను నడిపించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కార్తీకమాసం సందర్భంగా రేగొండ మండలంలోని శ్రీ బొగులోని వెంకటేశ్వర స్వామి దర్శనార్థం భక్తుల కోసం భక్తుల కోసం ప్రత్యేక బస్సులను ఈనెల ఐదు నుండి 8 వరకు నడిపించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బుగులోని గుట్టలకు కార్తీక శోనేటి నుంచి వెంకటేశ్వర స్వామి జాతర

**ఏర్పాట్లు పూర్తిచేసిన జాతర కమిటీ**

**రేగొండ నవంబర్ 3 ప్రభాతవార్త :** భక్తులు కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పు దైవంగా విరాజిల్లుతున్న శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర నేటి నుండి ప్రారంభం కానుంది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని రేగొండ మండలం తిరుమలగిరి శివారులో ఉన్న గుట్టల్లో ప్రతి ఏటా వైభవంగా వెంకటేశ్వర స్వామి జాతర జరుగుతుంది. బుగులోని గుట్టలకు కార్తీక మాసపు వెలుగులు సంతరించుకున్నాయి. ప్రకృతి ఒడిలో జరిగే ఈ జాతరకు వేలాది మంది భక్తులు తరలివచ్చి తమ ఇలవేల్పు దైవంగా భావించి బుగులోని వెంకటేశ్వర స్వామికి ముక్కులు చెల్లించుకుంటారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి కాక ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నాలుమూలల నుండి వేలాది మంది భక్తుల తల్లి వచ్చి మొక్కులు చెల్లిస్తారు. పౌర్ణమి కాంతుల్లో ఈ



జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది.

**నేటి నుంచి జాతర ప్రారంభం**

కార్తీక మాసంలో నవంబర్ 4 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 8న ముగుస్తాయి. 4వ తేదీన బుధవారం రోజున స్వామివారిని తిరుమలగిరి గ్రామం నుంచి గుట్ట వద్దకు ఊరేగింపుగా తీసుకువస్తారు. ఐదు న నిత్య పూజలు, ఆరు న ఏనుగు, గుర్రపు వాహనాల ఊరేగింపు, ఏడున నిత్య పూజలు, మొక్కుబడులు, 8న నిత్య పూజలు మొక్కుబడులు ఉంటాయి. అనంతరం సాయంత్ర స్వామివారిని గుట్టపై నుండి తిరుమలగిరి గ్రామానికి ఊరేగింపుగా తీసుకువచ్చే అర్చకుని ఇంటి వద్ద ఆరగిస్తారు. దీంతో జాతర ముగుస్తుంది.

**ఏర్పాట్లు పూర్తిచేసిన జాతర కమిటీ**

జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తాగునీటి వసతి కోసం గుట్ట పైన వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి గుట్ట కింది వరకు పైప్ లైన్ ఏర్పాటు చేశారు. నీటి గుండాన్ని ఏర్పాటు చేశారు. జాతరలో మూడు ప్రాంతాలలో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని కల్పించారు. ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేశారు. రహదారుల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసి మరమ్మతులు చేశారు. దేవాదాయ శాఖ అధికారులు, దేవాదాయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ జాతరలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ జాతర ఏర్పాటును పరిశీలిస్తున్నారు.

## అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలి

**బయ్యారం, నవంబర్ 3, ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రంలో ఈ నెల 6న నిర్వహించే అమరవీరుల సంస్మరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి సీనియర్ నాయకులు రామగిరి బిక్షం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞానకేంద్రంలో సంబందిత వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, పేద ప్రజల విముక్తి కోసం ఎందరో వీరులు తమ రక్తాన్ని దారపోశారని అన్నారు. అమరుల ఆశయ సాధనలో పయనించడమే వారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, రాకేష్, వీరభద్రం, నాగేశ్వరరావు, బిరెడ్డి సంగన్న, ఐలయ్య, యుగంధర్, మురళి, మునిందర్, మహేష్, శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు

**గార్ల, నవంబర్ 3, ప్రభాతవార్త:**

ఆయిల్‌ఫామ్ పంట సాగుతో అధిక లాభాలు పొందవచ్చని గార్ల పిఎసిఎస్ అధ్యక్షులు వల్లమూడి దుర్గాప్రసాద్, సిఈవో సింగు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ పంట సాగుచేయడానికి ఆసక్తి ఉన్న రైతులకు వందశాతం రాయితీపై ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. ఇతర పంటల కంటే ఆయిల్‌ఫామ్ పంటసాగు రైతులకు అధిక ఆదాయాన్నిస్తుందన్నారు. 5ఏకరాల లోపు వారికి వందశాతం రాయితీ, ఐదు ఏకరాల పైన ఉన్న రైతులకు 90శాతం రాయితీలు 60మొక్కలకు, డ్రిప్‌లకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. అదేవిధంగా ఏకరానికి ఇతర ఖర్చుల కింద ఒక సంవత్సరానికి రూ.4200చొప్పున నాలుగు సంవత్సరాలు ఇస్తారని తెలిపారు. ఆయిల్‌ఫామ్ ఒక టన్నుకు రూ.19,520 ధర ఉందన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుచేయడం వలన కోతుల బెడద ఉండని, చీడపీడలు, రోగాలు ఉండవని అకాల వర్షాలకు గురికాకుండా ఈ పంట పండుతుందని తెలిపారు. అదేవిధంగా అంతర పంటలు వేసుకొని ఆదాయం పొందవచ్చని తెలిపారు. అధిక ఆదాయం కోసం రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపై మక్కువ చూపాలన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం

**గార్ల, నవంబర్ 3, ప్రభాతవార్త:**

అమరవీరుల ఆశయసాధనకై పోరాడుదామని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గోపాలపురంలో సంస్మరణసభ గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న గోపాలపురంలో నిర్వహించే సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరారు. వంద సంవత్సరాల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలో స్వాతంత్రియ సాధన కోసం లక్షలాది మంది ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారన్నారు. భూమికోసం, భుక్తికోసం, పేద ప్రజల విముక్తి కోసం అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. దేశానికి స్వాతంత్యం వచ్చాక కూడా స్వాతంత్ర్య ఫలాలను దేశంలోని కొద్దిమంది పెట్టుబడిదారులు, దోపిడిదారులు, స్వార్ధపరులు అనుభవించడం బాధాకరం అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్ల గడిచినా రైతు, కార్మిక, యువజన సమస్యలు పరిష్కారం కాలేదని పేదరికం దేశంలో తాండవిస్తుందన్నారు. దేశంలో ప్రధాన సమస్యలైన నిరుద్యోగం, పేదరికాన్ని రూపుమాపేందుకు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వీరభద్రం, మాధవరావు, పెంటయ్య, భద్రయ్య, వెంకటనర్సు, సజయ, యశోధ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో అమరుల సంస్మరణ సభలు

**బయ్యారం, నవంబర్ 3, ప్రభాతవార్త:**



అమరవీరుల సంస్మరణ సభలో భాగంగా ఈ నెల ఒకటి నుండి వివిధ గ్రామాల్లో సంస్మరణ సభలు నిర్వహిస్తున్నారు. వెంకట్రాంపురంలో దొరన్న స్మారకభవన్‌పై దొరన్న కుమార్తె కళావతి జెండా ఆవిష్కరించారు. కొడుకుగంటి యాకన్న స్మారకభవనంపై జిల్లా నాయకులు చింత వెంకన్న జెండా ఆవిష్కరించారు. ఉప్పలపాడులో గుగులోతు దేవులా స్మారకస్తూపంపై పడిశాల ముత్తయ్య జెండా ఆవిష్కరించారు. గురిమెళ్లలో సురేషన్న, సైదులు, రహీమ్‌ల స్మారకస్తూపాలపై వజ్జ రామన్న జెండా ఆవిష్కరించారు. కొడిపుంజుల తండాలో సురేషన్న స్మారకస్తూపంపై బొడ శంకర్ జెండా ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో నందగిరి వెంకటేశ్వర్లు, చింత వెంకన్న, పద్మక్కలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మురళి, లింగమల్లు, సోమక్క, రమేష్, భగవాన్, తిరుమలేష్, రవి, లింగయ్య, లక్ష్మణ్, ప్రభాకర్, రామదాసు, బిక్షం, మైముద్, ఐలయ్య, వెంకన్న, రామచంద్రు, హుస్సెన్, సాయమ్మ, వెంకటమ్మ, రాజు, శ్రీను, రామచంద్రు, మల్లేశం, బిక్షం, వెంకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం ప్రజాప్రభుత్వంతోనే సాధ్యం

**చిన్నగూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త:**



తెలంగాణలో ప్రతి పేదవానికి సన్నబియ్యం అందించడం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని చిన్నగూడూరు గ్రామపార్టీ ఉపాధ్యక్షుడు గంగాధరి ఉప్పలయ్య, గాడిపెల్లి మల్లికాంబలు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ చరిత్రలో ఎప్పుడు లేనివిధంగా పేదవాడు సన్నబియ్యం తినాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నాడన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పిలుపుమేరకు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## నీటిపాలైన వరిపొలం

**-ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**

**చిన్నగూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త:**



మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి చేతికాడికి వచ్చిన పంట నీటిపాలైందని చిన్నగూడూరు మండలంలోని గుండంరాజుపల్లి జిన్నెలవాగు పరివాహక ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి జిన్నెలవాగు ఉధృతంగా ప్రవహించడంతో పరివాహక ప్రాంతానికి చెందిన రైతు మహాంకాళి సుధాకర్‌కు చెందిన కోసిన పంటమెదలు నీటిలో మునిగిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పంటనష్ట వివరాలను సేకరించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు గుగులోతు లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## హోమియో మందుల ద్వారా ఆరోగ్యాలను కాపాడుకోవాలి

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**




ఎలాంటి దుష్ఫలితాలు లేని హోమియో మందులను ఆధరించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. సోమవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హోమియో వైద్యశిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాలపై దృష్టిపెట్టి అనేక ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. 200మందికి పైగా ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారన్నారు. ఈ శిబిరంలో ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ కిరణ్‌కుమార్, వైద్యులు శ్రీకాంత్, మాధవి, ఇంచార్జ్ రామకృష్ణ, చైతన్య, మమత, ప్రీతి, శ్రేయ, వంశీ, శ్రావణ్, సిబ్బంది మేరీ, దీవన, పద్మ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## యువతలో ఐక్యత భావాన్ని బలోపేతం చేయాలి


**మహబూబాబాద్ టౌన్, నవంబర్ 3, ప్రభాతవార్త:**



దేశంకోసం పాటుపడిన త్యాగధనులను స్మరించుకుంటూ యువతలో ఐక్యత భావాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా మైభారత్ ద్వారా పాదయాత్రలను నిర్వహించడం జరుగుతుందని మేర యువ భారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ అన్నారు. సోమవారం డిపిఆర్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురస్కరించుకొని భారతప్రభుత్వం తరుపున కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత తమ దైనందిన సామాజిక జీవితంలో ఏక్‌భారత్, ఆత్మ నిర్భర్ భారత్ వంటి అంశాలను భాగం చేసుకునేలా ప్రోత్సాహం అందించనున్నారు. అక్టోబర్ 31నుండి నవంబర్ 25వరకు రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్‌ల పరిధిలో అన్ని జిల్లాల్లో మూడు రోజుల పాటు పాదయాత్రలు నిర్వహించనున్నారు. మేరా భారత్ వరంగల్, కాకతీయ యూనివర్సిటీ కెఎన్‌ఆర్‌యు హెచ్ఎస్, వివిధ విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌వో రాజేంద్రప్రసాద్, క్రీడల అధికారి జ్యోతి, ఎన్ఎస్ఎస్ కన్వీనర్ అనిల్‌కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికి న్యాయం

**మహబూబాబాద్ టౌన్, నవంబర్ 4, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికి సమన్యాయం జరుగుతుందని టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలో 15వ వార్డు బిటిఆర్ నగర్ కాలనీలో లబ్ధిదారులు బిరుసు రమాదేవి-రవి దంపతులు తమకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గుపోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్‌కు, డిసిసి అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించి ఆత్మగౌరవంతో కూడిన జీవితాన్ని ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంపంగి రామచంద్రు, దుర్గేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు..

**-కాటారం మండలంలో 5,200 పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడి**

*కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని ఆదివారంపేట, పరికిపల్లి, ప్రతాపగిరి, మగ్రిపల్లి గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం



జరిగింది. ఇందులో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు యొక్క ప్రాముఖ్యతను రైతులకు, పశుపోషకులకు వివరించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి. రమేష్ ఆధ్వర్యంలో టీకాల కార్యక్రమం జరిగిందని తెలిపారు. 425గేదెలకు, 155గోజాతి పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు మండలంలో 5,200 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ జి రమేష్, డాక్టర్ ధీరజ్, పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, మెరుగు కిషన్, సుల్తానాబేగం, గోపాలమిత్ర శ్రీనివాస్, పశుమిత్ర నజీమా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి..

*కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని శంకరాంపల్లి క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శంకరాంపల్లి గ్రామానికి చెందిన బోనగిరి లింగయ్య(66) అనే



వృద్ధుడు తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ తెలిపారు. మృతుడు తింగయ్య ధన్వాడ శివారులోని పత్తి చేనుకు వెళ్లి పత్తి బస్తాలు తీసుకొని తన ఎలక్ట్రిక్ బైక్‌పై శంకరాంపల్లికి వెళ్తున్న క్రమంలో అతి వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో తల వెనుక తీవ్ర గాయాలై రక్తస్రావం జరిగినట్లు తెలిపారు. 108అంబులెన్స్‌లో భూపాలపల్లి చికిత్స నిమిత్తం తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. మృతుని కుమారుడు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌కు వినతి

*మహముత్తారం, నవంబర్ 3, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కలెక్టర్ కార్యాయలంలో డిపో మేనేజర్ ఇందుని ప్రత్యక్షంగా కలిసి మహాముత్తారం మండలంలో పలు గ్రామాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ వినతిపత్రం అందజేశారు. పోలారం, ములుగుపల్లి, స్థంభంపల్లి, వజీనేపల్లి మీదుగా విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, సింగారం నుండి బోర్లగూడెం, స్థంభంపల్లి, రెగులగూడెం, పెగడపల్లి ద్వారా విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉండడం వల్ల ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున అదే రహదారి గుండా విద్యార్థుల కోసం ప్రత్యేక



బస్సు సౌకర్యం కావాలని, మహాముత్తారం మండలంకేంద్రంకి బస్సు సౌకర్యం కలిపించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ కార్యదర్శి బానోత్ సిల్వ రాజ్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు దామారాంపల్లి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## 42% రిజర్వేషన్‌లతోనే బిసీలకు సంపూర్ణ న్యాయం..

**-జిల్లా బీసీ జేఏసీ కన్వీనర్ అందె భాస్కరాచారి**

**-మహముత్తారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**

*మహముత్తారం, నవంబర్ 3, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ జేఏసీ కన్వీనర్ అందె భాస్కరాచారి ఆధ్వర్యంలో మహముత్తారం తహశీల్దార్ శ్రీనివాస్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. 42% బీసీ రిజర్వేషన్ కల్పించాలని, రాష్ట్ర



ప్రభుత్వం విడుదల చేసిన బీసీ రిజర్వేషన్ జీఓ ను తొమ్మిదవ షెడ్యూల్లో రాజ్యాంగబద్ధంగా పొందుపరిస్తేనే విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సంపూర్ణ న్యాయం జరుగుతుందని భాస్కరాచారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దర్మసమాజ్ పార్టీ నాయకులు చిట్యాల శ్రీనివాస్, బీసీ నాయకులు జోడు శ్రీనివాస్, మానెం రాజబాబు, అంబేద్కర్ సంఘం నాయకులు ఆత్మూరి బాలరాజు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ముక్కెర వెంకటస్వామి, విశ్వకర్మ సంఘం నాయకులు వంగళ జనార్ధన్ చారి, కొండపర్తి రవి చారి, ఓదెల ప్రవీణ్ చారి, పద్మశాలి యువజన సంఘం నాయకులు సంఘం నాయకులు సాహిత్, వివిధ కుల సంఘాలు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*బయ్యారం,నవంబర్3,ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.రాజు తెలిపారు. సోమవారం



మండలకేంద్రంలో సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతుల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందన్నారు. దళారి వ్యవస్థను రూపుమాపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సరుకును విక్రయించుకొని మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఫయాజ్, నాగరాజు, రైతులు సత్తిరెడ్డి, శ్రీనివాస్, రాంజీ, వీరమల్లు, సతీష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## నిలిచిపోయిన మద్యం దుకాణాలకు డ్రా తీసిన జిల్లా కలెక్టర్

*ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ఈ నెల 27న నిర్వహించిన మద్యం దుకాణాల డ్రాలోడ్ నిలిచిపోయిన రెండు మద్యం దుకాణాలకు ఓపెన్ టెండర్ ప్రక్రియలో భాగంగా సోమవారం ఐడిఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో షాపు నెంబర్ 49, 50 లకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డ్రా నిర్వహించారు. ఈ డ్రాలో షాప్ నెంబర్ 49 చల్వాయి కోసం 23 మంది దరఖాస్తులు చేసుకోగా సదర్ లాల్ అనే వ్యక్తికి దక్కింది. అదేవిధంగా షాపు నెంబర్ 50 గోవిందరావు పేటకు 20 మంది దరఖాస్తులు చేసుకోగా సమ్మక్క అనే మహిళకు దక్కింది.




దరఖాస్తుదారుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టోకెన్ల ద్వారా నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు, ద ర ఖా స ్త దా ర ు ల ు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘన నివాళులు

*నెల్లికుదురు,నవంబర్ 2,ప్రభాతవా*



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారి తండ్రి కీ,,శే తన్నీరు సత్యనారాయణ రావు గారు ఇటీవల అనారోగ్యంతో మరణించిన క్రమంలో మండల బిఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షులు కారం ప్రశాంత్ సోమవారం హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో వారి తండ్రి గారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించినట్లు తెలిపారు.

## సిఎం సహాయానిది చెక్కుల పంపిణి

*నెల్లికుదురు,నవంబర్ 2,ప్రభాతవా*

మండల కేంద్రానికి చెందిన బంధారపు ఉపేందర్కు రూ1 లక్ష సీఎం



రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసినట్లు అందజేసినట్లు మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదల్ల యాదవ రెడ్డి తెలిపారు.ఈ సందర్బంగా బంధారపు ఉపేందర్ మాట్లాడుతూ చెక్కుకు సహకరించిన మహబూబాబాద్ గౌరవ ఎంపీ పోరిక బలరాం నాయక్ గారు.. మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు గారికి మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెరుమండ్ల జగన్ బాబు బందారపు వేణు, గుగులోత్ జితేందర్ తదితరులు పాల్గొన్నారు..

## నష్టపోయిన పంటలు పరిశీలన

*నర్సింహుల పేట నవంబర్ 3 ప్రభాతవార్త*

గత రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షంతో పంటలు నష్టపోయిన పంటలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం పెళ్లి కస్టర్లు పంటలు దెబ్బతిన్న వరి మొక్కజొన్న పంటలను పరిశీలించి అనంతరం మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని నష్టపోయిన ప్రతి పంటను వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నష్టపోయిన ప్రతి పంటను పరిశీలించి నష్ట పోయిన వంటలు వివరాలు సేకరించి జిల్లా అధికారులకు నివేదిక పంపించిన జరుగుతుందని ఆయన అన్నారు ఈ పరిశీల కార్యక్రమంలో ఏఈఓ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## సనాతన శివాలయంలో లక్ష దీపోత్సవం

### వాల్‌పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరణ

*గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త*

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక సనాతన శివాలయంలో ఈనెల 5న లక్షదీపోత్సవంతో పాటు ఇతర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈమేరకు సోమవారం ఆలయ ప్రాంగణంలో సంబంధిత కార్యక్రమాలతో రూపొందించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆలయ కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదరు వివరాలను వెల్లడించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయంలో ఆరోజు తెల్లవారుజాము నుండే పలు దైవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు



తెలిపారు. తొలుత వేకువజాముననే సహజసిద్ధంగా ఏకశిలపై వెలసిన పార్వతీపరమేశ్వరుల దేవతా విగ్రహాలకు అభిషేకం, అలంకరణ, ఆ తర్వాత రుద్రాభిషేకం, అర్చనలు ఉంటాయని, ఉదయం 9 గంటలకు ఉత్సవ మూర్తులకు అభిషేకం నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో శివపార్వతుల కళ్యాణోత్సవం జరుగుతుందని తెలిపారు. ఆ రాత్రి యదావిధిగా ఆకాశదీప ఆవిష్కరణ అనంతరం ఆలయ ప్రాంగణంలో లక్ష దీపోత్సవంతో పాటు జ్వాలాతోరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్తీక పౌర్ణమి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తొలి కరపత్రాన్ని గూడూరు సిఐ సూర్యప్రకాష్‌కు ఆలయకమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి అందజేసి వేడుకకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు గాదె సాగర్, పెసరి శివ, దుర్గాల సోమశేఖర్‌తో పాటు మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, వాంకుడోతు కొమ్మాలు, బీరం సురేందర్‌రెడ్డి, దారం శ్రీను, యుగంధర్, రాజేష్, విజయ్, నూకల శ్రీను, మెరెడ్డి సురేందర్, దోని యాదగిరి, హంసావత్ శ్రీనివాస్, నరేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కొమ్మాలు, స్వామి వీరమల్లు, మనీష్, మురళి, ఆలయ అర్చకులు భానుప్రకాష్, సతీష్‌పాండే పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలను విస్మరించొద్దు

*గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త*

దోపిడి, పీడన లేని పేదల రాజ్యం కొరకు కొనసాగించిన తమ పోరాటంలో అమరులైనవారిని ఎన్నటికి మరవద్దని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. గూడూరులోని ఆ పార్టీ కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదల కోసం జరిగిన పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకోవాలన్నారు. విప్లవం విజయవంతం కావాలని, పేదల రాజ్యం ఏర్పడాలని, నిరుద్యోగం, ఆకలి చావులు, వలసలు, వివక్షత లేని నూతన సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. భారీ వర్షాలతో పెద్దెత్తున నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు. జాతీయ విపత్తు కింద గుర్తించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి రైతన్నలకు న్యాయం చేయాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనలు అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పెదకాసు కొమురమల్లు పార్టీ జెండా ఎగురవేయగా ఈ కార్యక్రమంలో నాయకులు ఉమ్మగాని సత్యం, పందిరి జగత్‌రెడ్డి, బొమ్మగాని ఎల్లన్న, ముయ్యబోయిన భద్రక్క, ఎర్రబెల్లి రాజు, వెంకన్న, బాలు, కొమురయ్య పాల్గొన్నారు.




## వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

*గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని పొనుగోడు, రాములుతండా, చిర్రకుంటతండా గ్రామాల్లోని వరి క్షేత్రాలను మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సోమవారం



పరిశీలించారు. ఈ గ్రామాల్లో పలువురు రైతులు సాగు చేసిన వరి పంట సక్రమంగా లేదని, నకిలీ విత్తనాల కారణంగానే ఈ పరిస్థితి నెలకొని ఉందని సదరు రైతులు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో గూడూరు వ్యవసాయాధికారి విజ్ఞప్తి మేరకు శాస్త్రవేత్తలు వరి పొలాలను పరిశీలించారు. తమ పరిశీలిన నివేదికను హైదరాబాద్‌కు పంపిస్తామని, ఈ విత్తనాలపై పరిశోధన చేసి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు తెలిపారు. వరి పంటను పరిశీలించిన వారిలో శాస్త్రవేత్తలు దిలీప్, క్రాంతి, ఎడిఏ మురళి, ఎఓ అబ్దుల్‌మాలిక్ పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై ఒత్తిడి పెంచాలి

*గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త*

ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు అంశంపై పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని బిసి



జెఎసి గూడూరు మండలశాఖ చైర్మన్ చీర భిక్షపతి, కన్వీనర్ కట్ల విష్ణులు డిమాండ్ చేసారు. ఈమేరకు బిసి జాక్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ నాగభవానికి సోమవారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలుకు కృషి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని విజ్ఞప్తి చేసారు. పార్లమెంటు సీతాకాల సమావేశాల్లో బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బిసి జెఎసి నాయకులు సత్యనారాయణ, యాకాంబ్రం, సురేందర్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, సురేందర్, సురేష్, వీరస్వామి, మల్లయ్య, రవీందర్, చేరాలు, మల్లయ్య, సంతోష్ పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణి ఘనత కాంగ్రెస్‌దే

*గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త*

రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్నబియ్యం పంపిణి చేస్తున్న ఘనత రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందని డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ అన్నారు. గూడూరులోని రేషన్‌డీలర్ పొన్నం వెంకన్న రేషన్ దుకాణం వద్ద ప్రభుత్వం సరఫరా చేసిన చేతి బ్యాగులను బియ్యం లబ్దిదారులకు సోమవారం పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల క్రమం తప్పకుండా ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డితో పాటు గంగయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీను, సునిల్, సమ్మయ్య, నాగరాజు, షాజాన్, శ్రీనివాస్‌రెడ్డి, రేషన్‌డీలర్ పొన్నం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






## రహదారిపై గుంతలు పూడ్చివేత

*గంగారం, నవంబర్ 3, ప్రభాతవా*

కొత్తగూడ ఇల్లందు ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను, గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు తన సొంత ఖర్చులతో



పూడ్చించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. ఇదే రోడ్ పై గతంలో రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చి వాహనదారులకు ఇబ్బందులు తొలగించారు. రోడ్ పై వెళ్లే వాహనదారులు మండల ప్రజలు జాడి వెంకటేశ్వర్లుకి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సీతక్క సూచనల మేరకు తాను మీ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మూడీగా విజయ్, గుండగాని శ్రీధర్ పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

*కేసముద్రం, నవంబర్ 3, ప్రభాత వా*

బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగాలు ,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించే బిల్లులను తొమ్మిదవ షెడ్యూల్ల్ చేర్చు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురించి రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా సోమవారం స్థానిక తహసిల్దార్ కు బీసీ జాక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లు 42



శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లులు ఏడు నెలలుగా కేంద్రం వద్ద పెండింగ్లో ఉన్నాయని, పార్లమెంట్లో తీర్మానం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి జాప్యం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి, కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లులను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి నిధులు కూడా కేటాయించాలని కోరారు. నామినేట్ పోస్టుల్లో, కమిషన్ల ,బోర్డుల్లో, సలహా మండళ్లలో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ, ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నర్సయ్య, కంచ వెంకన్న ,శీలం సత్యనారాయణ , సామల వెంకటేశ్వర్లు, రామడుగు శ్రీనివాస్ సామల రమేష్ వెంకటేష్ పాల్గొన్నారు.

## శివాలయంలో భక్తుల సందడి

*గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త*

పవిత్ర కార్తీక మాసంలో మహాశివునికి ప్రీతిపాత్రమైన సోమవారం రోజు గూడూరులోని సనాతన శివాలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆరోజు తెల్లవారుజామునుండే గుడికి తరలివచ్చిన భక్తులు ఉదయం నుండి



సాయంత్రం వరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్చకులు పంచనాద హారతి సమర్పించారు. సాయంత్రం యధావిధిగా ధ్వజస్తంభంపై ఆకాశ దీపాన్ని ఆవిష్కరించారు. శివలింగానికి అభిషేకాలు నిర్వహించి శివయ్యను భజనలతో ప్రార్థించారు.

# పంట నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దు

**- క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలి**

**- పక్కాగా పంటనష్టం నమోదు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మొంథా తుఫాన్‌వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకి దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈసందర్భంగా జిల్లాలోని కొడకండ్ల మండలం నర్సింగపురం, ఏడు నూతల, పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో దెబ్బతిన్న వరి, పత్తి, టమాట పంటలను కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ఆదుకునేలా క్షేత్రస్థాయిలో అధికారులు పని చేయాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలను రైతు భరోసా యాప్ ద్వారా పంట నష్టం నమోదును పక్కాగా చేయాలన్నారు. వీలైనంత త్వరగా పంటనష్టం నమోదు పూర్తి కావలన్నారు. మళ్ళీ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రైతులు కోత కి వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు కేంద్రాలకి తరలించాలన్నారు. పూర్తిగా తడిచి రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు కాకుండా నేరుగా బాయిల్డ్ మిల్లుకు తరలించాలని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, వరిధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నర్సింగాపురం గ్రామంలోని తిరుమల రైస్‌మిల్లును కలెక్టర్ సందర్శించి ఎటువంటి తరుగు/కోత లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైస్ మిల్లు నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. చివరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి తేమ వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు తరలించాలని, ప్రతీకేంద్రంలో సరిపడా టార్పాలిన్‌లను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి అంబికా సోని, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్**

**మహబబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డోర్నకల్ మండలం తొడెళ్లగూడెం గ్రామానికి చెందదిన చల్లా పుల్లయ్య వెన్నారం గ్రామ శివారులో తనకు వారసత్వంగా సంక్రమించిన భూమిలో తన సొదరులు అక్రమంగా పట్టాచేసుకున్నారని అట్టి భూమిని సర్వే చేయించి తనకు న్యాయం చేయాలని కోరారు. నర్సింహులపేట మండలం రామన్నపేట గ్రామానికి చెందిన పొదిళ్ల అరుణ తాము బేస్‌మెంట్ వరకు పూర్తి చేశామని బిల్లును త్వరగా ఇప్పించాలని కోరారు. కేసముద్రం మున్సిపాలిటికి చెందిన సట్ల నర్సయ్య తప్పుడు సరిహద్దులు చూపించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అట్టి రిజిస్ట్రేషన్‌ను రద్దుచేసి అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో మొత్తంగా 89ధరఖాస్తులు రాగా పరిష్కారం నిమిత్తం సంబందిత శాఖలకు అందజేసినట్లు తెలిపారు. జెడ్పిసిఈవో పురుషోత్తం, జిల్లా అధికారులు మధుసూదనరాజు, వెంకటేశ్వర్లు, మరియన్న, రాజయ్య, దక్షిణమూర్తి, నర్సింహామూర్తి, దేశిరాం, కృష్ణవేణి, విజయ, సురేష్, రజిత, విజయ, శ్రీనివాస్, శ్రీమన్నారయణ, యాదగిరి, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## కేయు విద్యార్థి రాజ్ కుమార్‌కు ఆర్థిక సహాయం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 3 ప్రభాతవార్త :**




డిసెంబర్ 8 నుండి 10 వరకు శ్రీలంకలోని రత్నపుర ఇండోర్ స్టేడియంలో జరగనున్న "మొదటి సౌత్ ఆసియన్ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్" లో పాల్గొనడానికి కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల సి.ఎస్.ఇ. విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి రాజ్‌కుమార్ ముప్పిడి ఎంపికయ్యారని, విశ్వవిద్యాలయం "పర్సన్స్ విత్ డిఫరెంట్లీ ఎబుల్డ్" విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎ.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్‌కుమార్ ముప్పిడికు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు ద్వారా రూ.25వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయాన్ని యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య, వైస్‌చాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య టి. మనోహర్, ఆచార్య ఈసం నారాయణ, డాక్టర్ ఎల్.పి.రాజ్‌కుమార్ పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు విద్యార్థులు రాజ్‌కుమార్ ముప్పిడిని అభినందించారు.

## అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పరిశీలన

**బయ్యారం,నవంబర్3,ప్రభాతవార్త:**

మండలంలోని ఇర్సులాపురం గ్రామ పరిధిలో 14బెస్‌మెంట్ లెవల్లో అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తహాశీల్దారు నాగరాజు, ఎంపిడివో దీపికలు పరిశీలించారు. ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం శుభ్రంగా, రుచిగా తయారుచేయాలని, పాఠశాలను శుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లను శుభ్రం చేయాలని వార్డెన్ లాలయ్య, స్కావేంజర్‌లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ చంద్రమోహన్, ఆర్.ఐ సందీప్, ప్రధానోపాద్యాయులు, పిఈటిలు, ఈజిఎస్ ఏపిఓ నరేష్, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్థిక అంతర్నికరణ లక్ష్యసాధనలో సీఎఫ్‌ఎల్ కౌన్సిలర్లు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఆర్థిక అంతర్నికరణ లక్ష్యసాధనలో సీఎఫ్‌ఎల్ కౌన్సిలర్లు ప్రధాన పాత్రధారులని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. సోమవారం ఆర్థిక అవగాహన కేంద్రాల (సీఎఫ్‌ఎల్) కౌన్సిలర్ల కోసం రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం - వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ (వీఐడీఎస్) అనంతపురం ఆధ్వర్యంలో జనగామ జిల్లా పాలకుర్తిలో నిర్వహించారు. గ్రామీణ స్థాయిలో ఆర్థిక విద్యను బలపరచడం, ఆర్థిక అంతర్నికరణ కార్యక్రమాల విస్తరణను మరింతగా పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ఆర్థిక అవగాహన ప్రాధాన్యతను, అలాగే భారత ప్రభుత్వం, రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాధాన్యంగా తీసుకుంటున్న ఆర్థిక అంతర్నికరణ లక్ష్యసాధనలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. జీవిత భద్రత, పెన్షన్ పథకాలు వంటి సామాజిక భద్రతా పథకాల ప్రాధాన్యత, సైబర్ మోసాల నివారణ, డిజిటల్ భద్రత పట్ల అవగాహన పెంపు, గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలో డిజిటల్ బ్యాంకింగ్ వినియోగం ప్రోత్సహించడం, వృద్ధులు, దివ్యాంగుల కోసం బ్యాంకింగ్ సౌకర్యాల సులభతరం, ప్రజలలో నమ్మకాన్ని పెంచే గ్రీవెన్స్ రెడ్రెస్సల్ వ్యవస్థల బలపరచడం, బ్యాంకుల్లో ఉన్న అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ గురించి అవగాహన కల్పించాలాన్నారు. సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు ఆర్థిక అంతర్నికరణ లక్ష్యసాధనలో ప్రధాన పాత్రధారులని, వారు ప్రజలకు అవగాహన కల్పించి బ్యాంకు ఖాతాల ప్రారంభం, కేవైసీ ప్రక్రియలను పూర్తి చేయడం, ప్రభుత్వ, ఆర్థిక సంస్థల పథకాల లాభాలు అందేలా మార్గనిర్దేశం చేయాలన్నారు. అలాగే కౌన్సిలర్లు ఆర్‌బీఐ సూచించిన 13శిక్షణ మాడ్యూల్స్‌ను పూర్తిగా అవగాహన చేసుకొని తమ జ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రజలలో ఆర్థిక అవగాహన పెంపు ద్వారా సమాజంలో సానుకూల మార్పుతేవడంలో కౌన్సిలర్లు సేతువులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి.వి.ఎస్.ఎన్.మూర్తి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం)పలువురు అధికారులు పాల్గొన్నారు.




## కేయూ గ్రంథాలయానికి జర్నల్స్ బహుకరణ

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 3 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ గ్రంథాలయానికి రూ.7వేల విలువగల ఎడ్యుటాక్స్ అనే జర్నల్స్‌ను కేడీసీ హన్మకొండ ఆంగ్ల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పాలకుర్తి దినకర్ సోమవారం విశ్వవిద్యాలయ లైబ్రరీ మెంబర్ ఇంచార్జ్ డాక్టర్ రాధికా రాణికి అందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్ అడిషనల్ కంట్రోలర్ లయన్ డాక్టర్ మండువ నరసింహారావు, విశ్వవిద్యాలయ విశ్రాంత లైబ్రరీ అసిస్టెంట్ లయన్ మోతుకూరి మనోహర్ రావు, లైబ్రరీ అసిస్టెంట్ ఐసాక్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఉన్నత విద్యారంగంలో పరిశోధనలకు పెద్దపీట వేస్తూ విద్యార్థులకు, అధ్యాపకులకు ఉపయోగపడే ఎద్యు ట్రాక్స్ జర్నల్స్‌ను లైబ్రరీకి అందించిన డాక్టర్ దినకర్‌ను డాక్టర్ రాధికారాణి పలువురు ఉద్యోగులు అభినందించారు.



# రైతు రాజుగా బ్రతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**సంగెం, నవంబర్ 3,ప్రభాతవార్త**



రైతు రాజుగా బ్రతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు.సోమవారం సంగెం పిఏసిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మక్కాజోన్నల కోనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం మండల పరిధిలో గల దిక్కోజినాయక్ తండాలో వరి ధాన్య కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి తద్వారా గ్రామంలో గృహ విద్యుత్ వినియోగదారుల కోసం నూతన ట్రాన్స్ ఫార్మర్లలను రేవూరి ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులను ఉద్దేశించి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సఫలికృతంగా అమలు చేసి తీరుతుందని ఏ ఒక్క హామీని కూడా నిర్లక్ష్యం చేయకుండా సంపూర్ణంగా అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధించే దిశగా ముందుకు వెళుతుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను చూసి మింగుడు పడక అనవసరంగా గొంతు చిచ్చుకోని తమ దిగజారుడు తనాన్ని ప్రదర్శిస్తుందని ఆయన ప్రతిపక్షాలను విమర్శించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్ని గోసలు పడ్డారో అది ప్రజలు మర్చిపోరాని మీ పాలన గణకార్యాలు వారి మనస్సుల్లో పాతుకపోయాయని ప్రజలకు మారు మాయమాటలు చెబుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై విమర్శించడం మీ విజ్ఞాతహీనతకు నిదర్శనమని బిఆర్ఎస్ వారికి హీతం చెప్పారు.నియోజకవర్గంలోని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు పంటనష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకుంటుందని రైతు రాజుగా బ్రతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం ధృడసంకల్పంతో ఆయన తెలిపారు.రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని కోనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర లభిస్తుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గన్ని బ్యాగులు ఎలాంటి కొరతలు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఏమైన అనివార్య కారణాల వల్ల ఇబ్బందులు కలిగినట్లయితే నాకు దృష్టికి తీసుకురావాలని ఆయన అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్‌కు 2,389 రూపాయలు,బి గ్రేడ్‌కు 2,369 రూపాయలు చెల్లిస్తుందని,సన్నరకం ధాన్యానికి 500 రూపాయల బోనస్‌ను చెల్లిస్తుందని రైతులు 17శాతం మాయుచర్ ఉండే విధంగా ధన్యాన్ని చూసుకోవాలని తెలిపారు.మొక్కజొన్నలకు క్వింటాలకు 2,400ల మద్దతు ధర లభిస్తుందని రైతులు తమ ధాన్యంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల తాసీల్దార్ రాజ్‌కుమార్, సంగెం మండల వ్యవసాయ అధికారి జితేందర్, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి,పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగాం రమేష్, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కందకట్ల నరహారి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు అచ్చ నాగరాజ్, రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి, జగన్నాధచారి, సంధ్యారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టిపల్లి రమేష్, ఆగపాటి రాజ్‌కుమార్ తదితర ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు

**బీర్ పూర్ ప్రభాత వార్త.**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన గోండుగూడెం గ్రామపంచాయతీలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు పశువుల టీకల గురించి అవగాహన కల్పించి నాలుగు నెలలు దాటిన మొత్తం150 ఎడ్లు.ఆవులు. దూడలకు ఉచితంగా టీకాలు వేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పశువుల వైద్యులు సునీల్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహించవద్దని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తగిన సమయంలో వైద్య సహాయం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది గణేష్, అరుణ్ కుమార్. సతీష్,మరియు పుర్క రాంచేందర్ పెంద్రం రాకేష్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# యాదవులకు ప్రాధాన్యత దక్కించుకునే పోరాడతాం

## జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న కులాల్లో రెండవ స్థానంలో ఉన్న యాదవు లను ప్రభుత్వాలు, పార్టీలు గుర్తించి సమాన హక్కులు అవకాశాలు, ప్రాధాన్యత కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు జగిత్యాల మండలం రూరల్ లక్షి ్మ పూర్ గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని యాదవ సంఘ భవనలో నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు,మోతుకు మహేష్ యాదవ్,ఎక్కల్ దేవి మధు యాదవ్,జుర్రు శ్రీనివాస్ యాదవ్, లాలీ చావుల రాం చరణ్ యాదవ్ లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం,సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సి న హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు అనంతరం లక్షి ్మ పూర్ గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 60మంది సభ్యత్వం తీసుకోగ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులు అందించారు ఈ కార్యక్రమంలో లక్షి ్మ పూర్ గ్రామ యాదవ సంఘ పెద్దమనుషులు అత్తిని లింగన్న యాదవ్,కేతవేణి వెంకన్న అత్తిని మల్లేష్,సెకుట భుమయ్య,ఆధరవేణి రామన్న,ఎక్కల్ దేవి మోహన్,కుంటయ్యా, గంగరాజాం,మానుక రమణ,రామక్క,జల,ఈరవ్వ, మోహినవ్వ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## బాధితులకు సత్వర న్యాయం

## జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష ్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# పంట పొలాల క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన వ్యవసాయ అధికారులు

**బీర్ పూర్ ప్రభాత వార్త.**

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని పలు గ్రామాల్లో వ్యవసాయ అధికారులు పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు.ఇటీవల మొంథా తుఫాను ప్రభావంతో మండలంలో చర్లపల్లి, కమ్మునూరు, తుంగుర్, కోల్వాయి, నేదునూరు గ్రామాలలో పంట నష్టం జరిగిన పొలాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పంట నష్టం మరియు రైతుల వివరాలు సేకరించినట్టు మండ వ్యవసాయ అధికారి తెలిపారు. పంట నష్టం అంచనాలు రైతుల ద్వారా సేకరించిన వివరాలను జిల్లా అదికారులకు నివేదిక పంపించినట్టు మండల వ్యవసాయ అధికారులు ప్రకటన ద్వారా తెలియజేశారు. వినోద్,వడ్లూరి శిరీష మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ వ్యాపార మోసాలలో ఇద్దరు నిందితుల అరెస్ట్

## వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ వ్యాపార మోసాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకొని నిందితులను రిమాండ్కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారుజగిత్యాల టౌన్ మార్కండేయ వీధి కి చెందిన ఎక్కల దేవి కృష్ణ 43 ఇటీవల ఆన్‌లైన్ ద్వారా వ్యాపార లావాదేవీలలో మోసపోయినట్లు జగిత్యాల పట్టణ పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు విచారణ లో భాగంగా నిర్మల్ టౌన్ కు చెందిన పస్పూల శ్రీధర్ 43 ఏ వన్ కొత్వాక్ క్రిష్ణ 43 ఏ టు నిందితులను అరెస్టు చేయడం జరిగింది నిందితులు సిమెంట్ ఇల్లుకు సంబంధించిన ఐరన్ ఇతర సామాన్లు మా దగ్గర ఉన్నాయని గూగుల్ క్రోమ్ ద్వార అడ్రస్సు లు వెతికి పెద్ద పెద్ద షాపుల దగ్గర ఆర్డర్ చేసి చిన్న షాపులకు పంపిస్తూ చిన్న షాప్ ల దగ్గర నుండి డబ్బులు పర్స నల్ ఫోన్ నెంబర్లకు అకౌంటు ల కు ఫోన్ పే చేయించుకుంటూ ఏపీ తెలంగాణలోని పలు షాపులలో మోసం చేసి దాదాపు 12,64,000 రూపాయలు మోసగించి జగిత్యాల లోని ఆర్డిఓ చౌరస్తా వద్ద గల అమూల్య ఆన్లైన్ సెంటర్లో పై విధంగా మోసగించిన డబ్బులను ఆన్లైన్ సెంటర్ యజమానికి పంపించి తీసుకోగా వెంటనే ఫిర్యాదుదారుడి అకౌంట్ ఫ్రీజ్ కావడంతో ఫిర్యాదుదారుడి ఇచ్చిన ఫిర్యాదు తో కేసు నమోదు చేసి విచారణ జరిపి నిందితులు ఇద్దరు చేసిన మోసాలను విచారించి విచారణ వీరిపై గతంలో కూడా పలు చోట్ల దాదాపు 15 కేసు ల కు పైగా నమోదవడం జరిగింది , సోమవారం రోజున జగిత్యాల కొత్త బస్టాండ్ ఏరియాలో టీఎస్ 18 టి7507 కారులో వస్తుండగా వారిని పట్టుకుని వారి వద్దనుండి 2 మొబైల్ ఫోన్లు, డెబిట్ !! క్రెడిట్ కార్డులు,క్యాష్ బిల్ బుక్స్,కోటేషన్ బుక్, మారుతి డిజైర్ స్వాధీనం చేసుకొని విచారణ అనంతరం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు నిందితులను పట్టుకోవడం లో కృషి చేసిన సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ ,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, సైబర్ క్రైమ్ ఎస్. ఐ కృష్ణ సిబ్బంది ని జిల్లా ఎస్పి అభినదించారు.

# కమిషన్ ల మీదున్న శ్రద్ధ,కర్షకుల పై లేదు

## జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ తక్కళ్లపల్లి లో ఐకేపి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రోజున జెడ్పి తొలి చైర్ పర్సన్ వసంత సురేష్ సందర్శించారు వరి కొనుగోలు కేంద్రాలు పేరుకే ప్రారంభించడం జరిగిందని అరుగాలం శ్రమించి పండించిన పంట మొలకలు వచ్చిన కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోవడం విచారకరమని ధ్వజమెత్తారు,కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు వ్యతిరేక పార్టీ అని రైతులకు సరిగా రుణమాఫీ చెయ్యకుండా రైతు బంధు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తూ ఇస్తామన్న బోనస్ సైతం ఇప్పటికి రైతులకు అందించలేదన్నారు రైతు గోసను ప్రభుత్వం ప్రభుత్వానికి అధికారులకు వివరించేందుకే కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన సందర్శిస్తామని తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలనిప్రజల కడుపు నింపే రైతుల కడుపు కొట్టకుండా వాళ్ళకైనా అండగా నిలవాలని కోరారు,ప్రారంభించిన కొనుగోలు కేంద్రల్లో కొనుగోళ్లు తక్షణమే ప్రారంభించాలని ప్రారంభం కానీ చోట ప్రారంభమయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ జక్కుల తిరుపతి నాయకులు లింగన్న బద్ధం రాజేశ్వర్ రెడ్డి సాగర్ మల్లేష్ నల్లాల శంకర్ దాసరి నాగేష్ గౌడ్ రాజాకొమురయ్య రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ చైర్మన్గా ప్రొఫెసర్ కోదండరాం

నవంబర్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ చైర్మన్గా ఏకగ్రీవంగా ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం నిఉద్యమకారుల సంఘాలు ఎన్నుకోవడం జరిగింది అని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమార స్వామి స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయుటకు ఈ క్రింది ఎజెండా ప్రకటన ప్రకటిస్తున్నట్లు తెలిపారుఈ వారం రోజు లలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీపై గుర్తింపుకై మన సమస్యలపై మన హక్కుల సాధనకై ఉద్యమకారుల సంఘాలతో ఈ మొదటి వారంలో ప్రెస్ మీట్ ఉద్యమ రథ సారథిప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం పెట్టనున్నట్లు తెలిపారు. ఉమ్మడి పది జిల్లాల వేదికగాఉద్యమకారులతో నవంబర్ నెలలో ఆత్మీయ సమావేశాలు, డిసెంబర్ మూడో తారీకు నాడు తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతచారి వర్ధంతి జరుపబడును అని అన్నారు. ఎల్బీనగర్ చౌరస్తాలో ఉద్యమకారులతో భారీ ఎత్తున జరుపుటకు నిర్ణయించడం జరిగింది అని అన్నారు. కావున ఈ విషయాన్ని ఉద్యమకారులు గమనించగలరు అని కోరారు.అంతేకాక ఉద్యమకారులకు మరో శుభవార్త డిసెంబర్ నెలలో ఉద్యమకారులకు తీపి కబురు ఉద్యమ రథసారథి తెలుపుతారని అన్నారు.



## ధర్మసాగర్ మండలంలోని గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధర్మసాగర్ నవంబర్ 3 (ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం సాయి పేట క్యాతంపల్లి జానకిపురం నరసింగరావుపల్లి ఎలుకుర్తి గ్రామాల్లో సోమవారం ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం దేవానంద్ ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్ ఎమ్మార్వో సదానందం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు గ్రామాల్లోని మహిళ సంఘాల ఆధ్వర్యంలో నడవడం సంతోషకరమైన విషయమని మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్ర మహిళా సభ్యులు ధాన్యాన్ని సేకరించే సమయంలో రైతులకు తగిన సూచనలు సహాయ సహకారులు అందించాలని సూచించారు. వేయింగ్ మిషన్లు మాయిశ్చర్ మీటర్లు ప్యాడి క్లీనర్లు గన్ని బ్యాగ్స్ అన్ని రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యం సన్న రకం మద్దతు ధర 2,389 బోనస్ 500 రూపాయలు సాధారణ రకం 2369 రూపాయలు చెల్లిస్తుందని రైతులు మాయిశ్చర్ 17 లోపు ఉండేలా చూసుకోవాలని సకాలంలో వరి ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కేంద్రాల్లో అమ్ముకోవాలని అప్పుడే తగిన ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు సంపత్ దానయ్య శ్రీనివాస్ నిత్యానందం కవిత సాయి పేట సూర్యోదయ సంఘం వివో అధ్యక్షురాలు రమాదేవి సెంటర్ ఇన్చార్జ్ ట్యాబ్ రంజిత సభ్యులు లలిత నిర్మల జ్యోత్స్న మాజీ సర్పంచ్ మామిడి రవీందర్ క్యాతంపల్లి శ్రీరామాంజనేయ వివో అధ్యక్షురాలు స్వప్న సభ్యులు రమ అనిత హమీద ఉమా స్వప్న జానకిపురం భారతి సంఘం ఎంఎస్ అధ్యక్షురాలు పవిత్ర సీఏ కవిత వివో అధ్యక్షురాలు శైలజ సభ్యులు రజిత రేవతి శ్యామల అనిత నర్సింగరావుపల్లి శ్రీరామ గ్రామ సంఘం వివో అధ్యక్షురాలు చిర్ర గాయత్రి సంధ్యారాణి సునీత లలిత అనిత లక్ష్మి పిఎసిఎస్ వైస్ చైర్మన్ యాద కుమారస్వామి స్థానిక రాజకీయ నాయకులు గువ్వాడి బిక్షపతి చిర్ర కుమారస్వామి ఎలుకుర్తి ప్రగతి సంఘం అధ్యక్షురాలు స్వరూప సభ్యులు విజయ ఉమాదేవి మమత సరిత విద్యా రజిత అనిత మణెమ్మ ప్రమీల మాజీ సర్పంచ్ అరుణ యాదగిరి స్థానిక రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం




నవంబర్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఈనెల నవంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర 3 వ మహాసభలను విజయవంతం చేద్దామని పౌర హక్కుల సంఘం నాయకులు స్థానిక హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో తెలియజేశారు. పౌర హక్కుల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పౌర హక్కుల సంఘం నక్సల్ బరి, శ్రీకాకుళం సాయుధ రైతాంగ పోరాటాలు, మరియు నాటి ఉద్యమాలపై రాజ్యం అణచివేత నిర్బంధం మరియు బూటకపు ఎన్కౌంటర్లు ఖండిస్తూ, ప్రశ్నిస్తూ 1973 సంవత్సరంలో ఏర్పడిన పౌరుహక్కుల సంఘం నేటికీ 53 సంవత్సరాలుగా అదే స్ఫూర్తి, లక్ష ప్రకటన మరియు నియమావళి క్రమము తీవ్రమైన నిర్బంధాలను ఎదుర్కొంటూ పనిచేస్తుంది. ఇట్టి నిర్బంధాన్ని హక్కుల చైతన్యాన్ని బలపరుస్తూ ముందుకు నడుస్తున్న సందర్భంలో రాజ్యమే హంతకులుగా మార్పు తీసుకొని ప్రైవేటు సైన్యం మరియు రాజ్య యంత్రాంగం పరోక్షంగా పౌర హక్కుల సంఘం ఆరుగురు హక్కుల నాయకత్వాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి గోపి, రాజన్న, జాప లక్ష్మారెడ్డి, ఉమ్మడి వరంగల్ నుండి డాక్టర్ రామనాథం, నర్రా ప్రభాకర్ రెడ్డి, మహబూబ్నగర్ నుండి పురుషోత్తం, నల్గొండ నుండి అజాం అలీ లను హత్యలు చేసి ఒకవైపు ఆందోళనను నిర్బంధాలకు గురిచేసిన కూడా ధైర్యంతో హక్కులతో చైతన్య స్ఫూర్తితో నాయకత్వం ఇచ్చిన ఉద్యమ స్వరూపాన్ని నేటికి రాజ్య నిర్బంధాన్ని ఎదుర్కొంటూ ముందుకు వెళ్తూ ప్రజలను హక్కుల దృక్పథంతో చైతన్య పరుస్తూ కొనసాగిస్తున్నాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం మూడవ రాష్ట్ర మహాసభలను ప్రస్తుత రాజ్యం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగారును వ్యతిరేకిస్తూ జీవించే హక్కును కాపాడుకుందాం అనే నినాదంతో హైదరాబాద్ సుందర విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 8 మరియు 9వ తేదీల్లో జరుగు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయగలరని ప్రజలను, ప్రజాస్వామిక వాదులను, ప్రగతిశీల వాదులకు, విద్యార్థులకు, హక్కుల కార్యకర్తలకు ఇదే మా వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి ఆహ్వానం అని పౌర హక్కుల సంఘం నాయకులు తెలియజేశారు. ఆపరేషన్ కాగార్ ను వ్యతిరేకిద్దాం, జీవించే హక్కును కాపాడుకుందాం, మధ్య భారత దేశంలోని ఆదివాసీల అణచివేతను వ్యతిరేకిద్దాం, ఆదివాసీల హక్కుల చట్టాలు 1/70 చట్టం, మరియు అటవీ హక్కుల చట్టాన్ని ఆదివాసీ ప్రాంతాలని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో అమలు పరచాలి అని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం నేతలు జి. లక్ష్మణ్, ఎన్. నారాయణరావు, ఎస్. జమాల్, బి. సారంగపాణి, పి. రమేష్ , చందర్, బి. రమాదేవి, డాక్టర్ రాజమౌళి, భరత్, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వరద నష్టం పై కాలనీల్లో పూర్తయిన సర్వే ముంపు కాలనీలో నష్ట వివరాలను నమోదు చేసిన సర్వే బృందాలు

నవంబర్ 3 ప్రభాతవార్త హన్మకొండ టౌన్

:హనుమకొండ మొంథా తుఫాన్ తో బారీ వర్షాలతో హనుమకొండ లోని పలు కాలనీలు ముంపునకు గురికాగా నష్టం వివరాల నమోదుకు చేపట్టిన సర్వే మూడో రోజు సోమవారం కొనసాగింది. సోమవారం ఉదయం నుండి హనుమకొండ, కాజీపేట పరిధిలోని వరద ముంపునకు లోనైన పలు కాలనీల్లో సర్వే బృందాలు ఇంటింటా వివరాలు నమోదు చేశారు. వరద కారణంగా పాక్షి కంగా, పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వారి వివరాలతో పాటు ఇళ్లలోకి వరద నీరు చేరి ఇంట్లోని వస్తువులు, వాహనాలకు కలిగిన నష్టం వివరాలను బాధిత కుటుంబాల నుండి అడిగి సర్వే బృందాలు ఆన్లైన్ యాప్ లో వివరాలను నమోదు చేశారు. సర్వేలో భాగంగా బాధితులకు జరిగిన నష్టానికి సంబంధించిన ఫోటోలను ఆన్లైన్ లో అప్లోడ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన ఆస్తి, ప్రాణ, పంట నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించేందుకు సర్వే బృందాలు కాలనీల్లో వివరాలు నమోదు చేశారు. గుండ్ల సింగారం, ఇందిరమ్మ కాలనీ, బట్టుపల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, కాకతీయ కాలనీ ఫేజ్1, ఫేజ్2 కాలనీలు , రాయపుర, కాపు వాడ, గోకుల్ నగర్, దీన్ దయాల్ నగర్, వీవర్ కాలనీ, కాజీపేట పరిధిలోని నాగేంద్రనగర్ కాలనీ, భగత్ సింగ్ నగర్ కాలనీ, అఫ్జల్ నగర్, ఇతర కాలనీల్లో వరద ముంపు కారణంగా జరిగిన నష్టం పై సర్వే బృందాలు వివరాలు నమోదు చేశారు. వరదలతో జరిగిన నష్టం పై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేయడం ద్వారా బాధిత కుటుంబాలకు పరిహారం మంజూరు కానుంది. సోమవారం సాయంత్రం సర్వే పూర్తయింది. సర్వే ను ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్, కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు భావ్ సింగ్, రవీందర్ రెడ్డి పర్యవేక్షి ంచారు.

## హరీష్ రావును పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

పరకాల నవంబర్ 3 (ప్రభాత వార్త)



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతిచెందగా హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో పరామర్శించి సత్యనారాయణ చిత్రపటానికి పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మానవత్వానికి ప్రతిరూపంగా మాజీ కౌన్సిలర్

పరకాల నవంబర్ 3 (ప్రభాత వార్త)

మానవత్వానికి ప్రతిరూపంగా నిలవడం కూడా. తాజాగా పరకాల మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి గోపి అందుకు నిదర్శనంగా నిలిచారు. పరకాల పట్టణంలోని మల్లారెడ్డిపల్లి కాలనీకి చెందిన కడార్లనర్సింహా చారి ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబం ఆర్థిక స్థితిగతులు తెలుసుకొని తమవంతుగా మాజీ కౌన్సిలర్ పాలకుర్తి గోపి 50 కేజీల బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ చందుపట్ల నరసింహారెడ్డి, వార్డు కమిటీ సభ్యులు మహమ్మద్ అల్తాఫ్, రాయబారపు అనిల్, నూగురి సారంగపాణి, పంచగిరి సంపత్,మామిడిశెట్టి సాంబయ్య, మామిడి శెట్టి శ్రీధర్, గాదె విజయేందర్,వేముల రవీందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర మహిళా దొంగల ముఠా అరెస్ట్

పరకాల నవంబర్ 3 (ప్రభాత వార్త)

పరకాల పట్టణంలో చోరీలకు పాల్పడుతున్న మహిళా అంతర్రారాష్ట్ర ముఠాను పరకాల పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరకాల సీఐ క్రాంతికుమార్ వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం మండలం యాగర్ల పల్లి గ్రామానికి చెందిన ఐదుగురు మహిళలతో కూడిన ముఠాను పరకాల పట్టణంలో పట్టుకున్నామన్నారు. ఈ ముఠా ఆదివారం పరకాల బస్ స్టేషన్ లో పట్టణానికి చెందిన రవ్వ కావ్య బ్యాగు నుంచి సెల్ ఫోన్ దొంగిలించారు. ఏ మేరకు కావ్య ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సోమవారం పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఐదుగురు మహిళలు కనిపించారు. పోలీసులను చూసి పారిపోతుండగా వారిని పట్టుకుని విచారించగా పట్నాల పూలమ్మ, కుంభ నాగమణి, యారసాని నాగమల్లి, యురుయుల సాయి కుమారి, యరసాని దేవి దేవిగా గుర్తించారు. మహిళ దొంగల ముఠా నుంచి 4560నగదు, ఒక సెల్ ఫోన్ సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ మేరకు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.మహిళ ముఠా పై గతంలో కైకలూరు, దేందలూరు, చల్లపల్లి, భద్రాచలం పట్టణ, ఆశ్వారావ్ పేట, గూడూరు పట్టణ, నూజివీడు, విజయనగరం, సతుపల్లి పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నాయన్నారు

## జాతీయ స్థాయి కరాటే లో విజేతగా నిలిచిన డి.కావ్య శ్రీ

నవంబర్ 3 కాజీపేట మండల్(ప్రభాతవార్త)



కాజీపేట, భట్టుపల్లి లోని ఏ.జి.ఆర్ గార్డెన్స్ లో జాతీయ స్థాయి కరాటే పోటీలు,నర్మదా షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే డు సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఇండియా, మాస్టర్స్ ,విజయ్ కుమార్,నర్మద విజయ్ వారు నిర్వహించారు.ఈ పోటీలలో కియో జపాన్ షోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంస్థ, ఫాతిమా నగర్ దర్గాకు చెందిన డి.కావ్య శ్రీ బాలికల విభాగంలో కటాస్,కుమీతే లో ఓరల్ గ్రాండ్ ఛాంపియన్షిప్ విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా సీనియర్ కరాటే మాస్టర్,ఐ.రామ్మోహన్ రెడ్డి, తల్లిదండ్రులు అభినందించారు